# పంతకాని రాజు కు వరల్డ్ పిక్టోరియల్ ఫోటోగ్రఫీ డే అవార్డు




ఫోటోగ్రఫీ డే డిసెంబర్ 1సందర్భంగా ఉభయ రాష్ట్రాలకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్ ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా'' సహకారంతో నిర్వహించిన ఫోటో కాంటెస్ట్ లో ఈ అవార్డు లభించింది. శనివారం గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆవరణలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రో''రామ మోహన రావు,ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంచార్జీ వైస్ ఛాన్సలర్ గంగాధర రావు,డిపార్ట్మెంట్ ఆఫ్ జర్నలిజం మాస్ కమ్యూనికేషన్ బాధ్యులు డామధు బాబు,కార్యక్రమ సమన్వయ కర్త తమ్మ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగామెరిట్ సర్టిఫికెట్,మెడల్ ను అందుకోవడం జరిగింది. ప్రకృతి,సహజమైన జీవన చిత్రాలు రేపటికి ఒక రూపంగా,కళాత్మకంగా భద్రపరిచే పిక్టోరియల్ ఫోటోగ్రఫీ లో ఈ అవార్డు రావడం మాకు చాలా సంతోషంగా ఉందని పంతకాని రాజు అన్నారు..

# కార్తీక పౌర్ణమి పూజలు



ఈ రోజు అనగా 30/11/2024 శనివారం రోజున గూడెం గ్రామం, దండేపల్లి మండలం, మంచిర్యాల డిస్ట్రిక్ట్ లో గల శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయం లో ఆఖరి కార్తీక మాసం అయినందున ఈ రోజు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలూ మరియు పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ రోజు కార్తీక మాసం ఆఖరి రోజు అవడంతో భక్తులు బారులు తీరి,సత్యదేవుని ఆశీషులు అందుకున్నారు

# ఫుడ్ పాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం..

**- ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, వసతి గృహాల పైన సర్కారు దృష్టి పెట్టాలి..**
**- ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు గౌరి రాజు కుమార్**




రాయపర్తి నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో మేరకు రాయపర్తి, కొత్తూరు, పెర్కవేడు, ల్యాబర్తి ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు గౌరీ రాజకుమార్ సందర్శించి తరగతులను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు గౌరి రాజు కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకులలో ఫుడ్ పాయిజన్ కేసులుపెరుగుతున్నాయి.

ఇటీవల కాలంలో వరుస ఘటనలు జరుగుతున్న అధికారులు మొద్దు నిద్రపోతున్నారా అని మండిపడ్డారు. విద్యార్థులకు పోషకాహారం అందించడంలో రాజీపడే ప్రసక్తి లేదని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికైనా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, చికిత్స పొందుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ రాయపర్తి మండలం కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ నాయకులు రేవంత్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సర్కార్‌లో గురుకులాలపై నమ్మకం సన్నగిల్లుతోంది

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 30(వుదయం ప్రతినిధి): రేవంత్ సర్కార్‌లో గురుకులాలపై నమ్మకం సన్నగిల్లుతోందని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పరిపాలనను గాలికి వదిలేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. శనివారం ముత్తారం మండలంలోని కస్తూర్బా పాఠశాలను ఆయన సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పాఠశాల సందర్శించడం జరిగిందని అన్నారు కస్తూర్బా పాఠశాలలో కొన్ని సమస్యలు పరిష్కారం అయినా మరికొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఒక విద్యార్థి ఆస్వస్థతకు గురై ఉందని, ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నామన్నారు. రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం పరిపాలనను మరిచి ప్రతిపక్షాలపై దాడులకు ప్రాముఖ్యత ఇస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తారో ఏడాదైన ఒక విధానం చెప్పడం లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో గురుకులాలు, మోడల్ స్కూల్‌లలో విద్యార్దులను చేర్పిందుకు రికమండేషన్‌లు ఉండేవని, కానీ ఈనాడు రేవంత్ సర్కార్‌లో గురుకులాలు, మోడల్ స్కూల్‌లపై నమ్మకం సన్నగిల్లుతోందని, గురుకుల పాఠశాలల నుంచి విద్యార్దులకు వెళ్లిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలు,మోడల్ స్కూల్‌ల్లో అన్ని వసతులు కల్పించి బలోపేతం చేసే దిశగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని, ప్రస్తుతం మోడల్ స్కూల్స్‌లో వంట గదులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. అట్టడుగు వర్గాలకు చెందిన పేదింటి విద్యార్థులు చదువుకునే గురుకులాలు, మోడల్ స్కూల్‌ల బలోపేతం చేయాలని, మంచి వాతావరణం, నాణ్యమైన బోజనం అందించేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# రాజ్యాంగ హక్కులను హక్కుగా పొందాలి..

**- జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ**



వర్ధన్నపేట నవంబర్ 30( వుదయం ప్రతినిధి ):మండలం బండవతపురం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం బండవుతపురం గ్రామ కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిధులుగా హాజరైన తాహసిల్దార్ విజయ్ కుమార్, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటర్ కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ప్రజల బాగోవుల కొరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసి రిజర్వేషన్లు పొందుపరచారు. గ్రామములో ఉండబడిన దళిత గిరిజనులు విద్యా వైద్య తో పాటు అంటరానితనం తదితర అంశాల పైన సంక్షేమ పథకాల విషయంలో ముందు వరసలో నిలబడి వాటిని సద్వినియోగపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ , సోషల్ వెల్ఫేర్ ఎస్ డబ్ల్యూ , అంబేద్కర్ సంఘం వివేకానంద మాదిగ జనగామ చంద్రమౌళి మాదిగ కారోబార్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో గడ్డం వివేక్ జన్మదిన వేడుకలు...



కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు సీనియర్ జర్నలిస్ట్ బలిజ రాజారెడ్డి ఆధ్వర్యంలో శనివారం చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలను నిర్వహించారు కేక్ ను కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ గడ్డం వివేక్ దళితుల అభ్యున్నతి కోసం ఎన్నో కార్యక్రమాలను చేశారని మాలల ఐక్యత కోసం హక్కుల కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు.

ఆయన చేసిన సేవలను మరువలేమన్నారు నేడు హైదరాబాదులో జరగనున్న హలోమాల.. చలో హైదరాబాద్... మాలల సింహగర్జన కార్యక్రమానికి మాలలు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు ఈ వేడుకల్లో రాష్ట్ర నాయకులు ఉయ్యాల నర్సయ్య బద్ది మురళి డివిజన్ అధ్యక్షులు ఉయ్యాల శోభన్ నాయకులు పసుల కృష్ణ ప్రసాద్, వెంకటస్వామి భూపెల్లి నగేష్ గోరువంతులు నారాయణ సిరికొండ రాములు రాస మల్ల రాజనర్సయ్య సామల వేణుగోపాల్ బలిజ సంతోష్ కుమార్ బోలుమల్ల నరేష్ నవీన్ గంగ నర్సయ్య కోట శంకర్ భూ పెల్లి సంజీవ్ సురేష్ రాజేందర్ విజయేందర్ లతో పాటు కోరుట్ల మండలంలోని వివిధ గ్రామాల అంబేద్కర్ మాల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కరాటేలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన జగిత్యాల విద్యార్థులు...

**- విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) కరాటే లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన జగిత్యాల ప్రభుత్వ పాఠశాల విద్యార్తినులను జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ శాలువాతో సన్మానించి అభినందించారు స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఇటీవల గోదావరిఖనిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన పి శ్రీజ (న్యూ హై స్కూల్) యం రక్షిత (కస్తూర్బా పాఠశాల దరూర్ క్యాంప్) లు శనివారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలువగా విద్యార్థినులను కొచ్ ను అభినందించి సత్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేయబోతున్నారని భవిష్యత్తులో తెలంగాణ నుండి ఒలింపిక్స్ లో పథకాల సాధన లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు విద్యార్థులు చదువు తో పాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు ఈకార్యక్రమంలో కోచ్ ఆరుముళ్ళ పవన్ నాయకులు యంఏ ఆరిఫ్ సురేందర్ శ్రీనివాస్ రావు క్రాంతి తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం...

**- చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్**
**- వైస్ చైర్మన్ గడ్డమీది పవన్**



కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ అధ్యక్షతన శనివారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో 16 అంశాలను ఎజెండాలో పొందుపరచగా ఎజెండాలో పొందుపరిచిన అంశాలన్నింటికి కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ తో పాటు వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి డి ఈ ఈ సురేష్ మేనేజర్ సిహెచ్ శ్రీనివాస్ టి పి ఓ ఏ ప్రవీణ్ కుమార్ శివకుమార్ ఏఈ అరుణ్ కుమార్ కౌన్సిల్ సభ్యులు కోఆప్షన్ సభ్యులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ లో పథకాలు సాధించిన ఎల్ఎఫ్ఎస్ విద్యార్థులు...




కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) అల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ లో ఎల్ఎఫ్ఎస్ విద్యార్థులు బంగారు వెండి పథకాలు సాధించారు కాంటినెంటల్ షోటోకన్ కరాటే డు ఇండియా (సి ఎస్ కె ఐ) ఆధ్వర్యంలో అల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ సీనియర్ సినీ హీరో రెబల్ స్టార్ కృష్ణం రాజు మెమోరియల్ కప్ - 2024 పోటీలు నవంబర్ 22, 23, 24వ తేదిల్లో 3 రోజుల పాటు కరీంనగర్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియం లో కటా కుమ్మితే క్యాటగిరిలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు కుందారపు బన్నిధర్ (6వ తరగతి) కటా విభాగంలో ఒక బంగారు పథకం ఇందూరి హర్షిత్ (4 వ తరగతి) కటా విభాగంలో ఒక వెండి పథకం సాధించారు ఈసందర్భంగా పాటశాల వ్యవస్థాపకులు తుమ్మనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటు వారి మానసిక ఉల్లాసనికి ఆత్మ రక్షణకు కరాటే లాంటి కార్యక్రమాలు దొహదపడతాయని తెలిపారు అనంతరం పథకాలు సాధించిన విద్యార్థులను కోచ్ అల్లె రమేష్ ని వారు సన్మానించారు ఈకార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ తుమ్మనపల్లి మనోజ్ కుమార్ ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు సర్కార్ చేయూత...



కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 5 మంది గల్ఫ్ కార్మికులు గల్ఫ్ లో మరణించగా వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున 25 లక్షల రూపాయల విలువ గల ప్రొసీడింగ్ కాపీలను భాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రత్యేక దృష్టి సారించిందని ఉ పాధి నిమిత్తం గల్ఫ్ కి వెళ్లి ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షల పరిహారం చాలా గొప్ప కార్యక్రమం అన్నారు ఏడు గల్ఫ్ దేశాలలో మరణించిన గల్ఫ్ కార్మికులు ఆరు నెలల వ్యవధిలో దరఖాస్తు చేసుకోవడంతో 5 లక్షల పరిహారం అందుతుందన్నారు గత దశాబ్ద కాలం నుండి గల్ఫ్ సంఘాల ఎన్ఆర్ఐ సంఘాలు ఎన్ఆర్ఐ పాలసి కోసం అనేక మార్లు ప్రభుత్వానికి వినతి సమర్పించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గల్ఫ్ కార్మికుల భాధలను అర్థం చేసుకొని 5 లక్షలు అందజేయటం వల్ల వారి కుటుంబాలు ఆర్థికంగా భరోసా ఇచ్చారన్నారు గురుకుల పాఠశాలలో కళాశాలలో గల్ఫ్ కార్మికుల కుటుంబాల పిల్లలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారన్నారు ప్రజా భవన్ లో ఎన్ఆర్ఐ సెల్ ఏర్పాటు చేసి గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు గత ప్రభుత్వం 4 ఏండ్లలో 16 వేల కోట్లు రుణ మాఫీ చేస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏకకాలంలో 18 వేల కోట్లు రుణ విముక్తి చేయటం జరిగిందన్నరీ ఈరోజు నుండి ఈనెల 30 వరకు నిర్వహించే రైతు పండుగలో రైతులందరూ పాల్గొనాలని కోరారు ఈకార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ మాజీ ఏఎంసీ చైర్మన్ దామోదర్ రావు మాజీ జెడ్పిటిసి ఎల్లారెడ్డి నాయకులు బాల ముకుందం గడ్డం నారాయణరెడ్డి చెరుకు జాన్ చిత్ర నరేష్ రాజేశ్వర్ రెడ్డి ప్రకాష్ రవీందర్రావు గుంటి రవి శ్రీనివాసరావు శాంతపు రావు జైరాం సురేష్ వెంకటేష్ రాజు మోహన్ రెడ్డి సునీల్ తదితరులు పాల్గొన్నారు

# స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి...

**- జస్టిస్ బి చంద్రకుమార్**



కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) దేశానికి అన్నం పెడుతున్న రైతులను ఆదుకోవడానికి స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను ప్రభుత్వాలు అమలు చేసి పంటలకు గిట్టుబాటు ధరలు చెల్లించాలని తెలంగాణ రైతు సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు విశ్రాంత జస్టిస్ బి చంద్రకుమార్ డిమాండ్ చేశారు వచ్చే నెల 1వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించనున్న రైతు సంక్షేమ సమితి 5వ వార్షికోత్సవ సభ సందర్భంగా కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలోని రైతు సమన్వయ వేదిక ప్రాంగణంలో గోడ ప్రతులను ఆ సమితి నాయకులతో కలిసి ఆవిష్కరించారు అనంతరం రైతులతో సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో సమితి నాయకులు వనపర్తి క్రాంతి కుమార్ (న్యాయవాది) చిలివేరి రవి కుమార్ (న్యాయవాది) శ్రీగద్దె సూర్య కిరణ్ (న్యాయవాది) రైతు లు తదితరులు పాల్గొన్నారు

# వెంకటేశ్వర దేవాలయ నూతన కమిటీ నియామక ఉత్తర్వులు అందజేత...



కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి సంబంధించిన దేవాలయ శాఖ చారి చేసిన నూతన కమిటీ చైర్మన్ డైరెక్టర్ ల నియామక ఉత్తర్వులను స్థానిక జువ్వడి భవన్లో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింహారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు లు నూతన పాలకవర్గానికి అందజేశారు ఇట్టి ఉత్తర్వుల్లో నూతన కమిటీ చైర్మన్గా కటకం రాజేష్ నేత డైరెక్టర్లుగా పిట్టల రమేష్ ద్యాగ రాజారెడ్డి పోతుగంటి రాజేశం గౌడ్ భార్గవ్ గంగలక్ష్మి నర్సయ్య నూతిపెల్లి మధు గంద్ర వెంకట గోపాలరావు లను నియమించారు అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు నూతన పాలకవర్గం శాలువాతో సన్మానించారు నూతన కమిటీ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కటుకం రాజేష్ నేత కాంగ్రెస్ నాయకులు విట్టల రవీందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు చిట్టిబాబు ద్యాగ గంగాధర్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగందుల రమేష్ మాజీ మండల పరిషత్ అధ్యక్షులు నేరెళ్ల దేవేందర్ కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ నశీర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం పి డి ఎస్ యు యు ఎస్ ఎఫ్ ఐ.



నర్సంపేట నవంబర్ 30( వుదయం ప్రతినిధి ): వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల బందు కు యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు అలవాల నరేష్ బందులో పాల్గొనాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నర్సంపేట నగరంలో లో వాపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగిలిచర్ల సందీప్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుంచి ఫుడ్ పాయిజన్ తో 51 మంది విద్యార్థులు చనిపోయారని ముఖ్యంగా గురుకుల కేజీవిపి ఆశ్రమ పాఠశాలు, ప్రభుత్వ స్కూల్స్ లో తరచుగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నాయని, నాణ్యమైన పోషక ఆహారం పెట్టాడటం లేదని , సంబంధిత విద్యాశాఖ అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సరైంది కాదని, ఫుడ్ పాయిజన్ తో చనిపోయిన విద్యార్థులకు ఎక్స్గ్రేషియా ప్రకటించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. బంద్ కి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో , సమ్మెట వెర్షన్, అలువాల నరేశ్ నాయకులు. క్రాంతి కుమార్, సురేష్, హరిప్రసాద్ పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ...

**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



మెట్ పల్లి నవంబర్ 30 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను శనివారం కురుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు ఎలాంటి సమస్య ఉన్న మా దృష్టికి తీసుకురండి అని తక్షణమే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నరసింహారావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదా నాయకులు కార్యకర్తలు కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ ఫ్లీజ్ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్‌లు వెంటనే విడుదల చేయాలి...

**- భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాగిడే మహేష్**



కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా యువమోర్చా కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాగిడే మహేష్ భారతీయ జనతా యువమోర్చా పట్టణ అధ్యక్షులు కలాల సాయి చందులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని కోరారు సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయని కారణంగా సుమారు 7500 కోట్లకు పైగా పెండింగ్లో ఉన్నాయని నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు సంవత్సరం కావస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారిందని మండిపడ్డారు పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ పథకానికి తూర్పు పడుతూ విద్యార్థుల హక్కు అయినటువంటి స్కాలర్షిప్స్ ఫీజు రీయంబర్స్మెంట్ లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ పూర్తి చేసిన వేల మంది విద్యార్థులకు ఫీజు రీబర్స్మెంట్ స్కాలర్షిప్లు రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లిస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు ఒకవైపు రియంబర్స్మెంట్ బకాయి చెల్లిస్తే తప్ప మేము కళాశాలలు నడపలేని స్థితిలో ఉన్నామని ప్రైవేటు యజమాన్యాలు మొరపెట్టుకుంటున్నాయి ఫీజు రియంబర్స్మెంట్ పైన ఆధారపడి నడిపిస్తున్న కళాశాలలు వందల సంఖ్యలో ఉన్నాయి మధ్యలోనే కళాశాల యాజమాన్యాలు చేతులెత్తే పరిస్థితి కనిపిస్తుంది ఇటు యాజమాన్యానికి అటు ప్రభుత్వానికి మధ్య బలవుతున్న విద్యార్థులే డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత కూడా సర్టిఫికెట్స్ రాక ఒకవైపు ఉన్నత విద్యకు దూరమై మరోవైపు ఉద్యోగ అవకాశాలు వచ్చిన సర్టిఫికెట్స్ లేని కారణంగా విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టి వేయబడుతున్నాయి ప్రభుత్వాలు మారుతున్న విద్యావ్యవస్థ తీరు మారడం లేదు విద్యార్థుల జీవితాలు బాగుపడడం లేదు ఉన్నత విద్యాలయాలను, విద్యావ్యవస్థను పటిష్టపరచాల్సిన ప్రభుత్వామే విద్యను అంధకారంలోకి మెట్టివేస్తూ నూతనంగా ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటూ యూనివర్సిటీలు అంటూ కొత్త హామీలతో చేతులు దులుపుకుంటుంది తప్ప ఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయడం లేదు ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ లోనే అర్థమవుతుందన్నారు సంవత్సరాల తరబడి అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్న అనేక కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదన్నారు.

ప్రభుత్వం ఇచ్చినటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విద్యార్థుల యొక్క హక్కు అని జ్ఞప్తికి తెచ్చుకొని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని భారతీయ జనతా యువమోర్చా పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు అందరిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గోలీల రాజశేఖర్ నవీన్ ఉపాధ్యక్షులు కంఠం శ్రీనివాస్ దమ్మ సంతోష్ రెడ్డి రాగం శెట్టి సాయి కృష్ణ ఎడపల్లి సాయికుమార్ చింటూ అజయ్ బీజేవైఎం వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# హెచ్ఐవీ పట్ల అందరికీ అవగాహన కల్పించాలి...

**- కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సునీత రాణి**



కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి)ప్రజలు హెచ్ఐవి ఎయిడ్స్ పై అప్రమత్తంగా ఉండాలని హెచ్ఐవీ పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించాలని కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సునీత రాణి వైద్య సిబ్బందికి సూచించారు డిసెంబర్ 01 ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గోడపత్రికలు బ్యానర్లను ఆవిష్కరించారు ఈసందర్భంగా డాక్టర్ సునీత మాట్లాడుతూ ప్రజలు హెచ్ఐవీ ఎయిడ్స్ పై అప్రమత్తంగా ఉండాలన్నారు హెచ్ఐవి అనేది హ్యూమన్ ఇమ్యూనో డెఫీషీయన్సీ వైరస్ (మానవుని శరీరం రోగనిరోధక శక్తిని క్షీణింప చేయునది) ద్వారా వస్తుందని వాడిని సిరంజీలు తిరిగి వాడినా హెచ్ఐవీ పాజిటివ్ ఉన్న వారి బ్లడ్ ఇతరులకు ఎక్కించినప్పుడు పాజిటివ్ ఉన్న తల్లి నుంచి బిడ్డకు ఇది సంక్రమిస్తుందన్నారు ఇందుకు నివారణ ఒక్కటే మార్గమని అలాగే హెచ్ఐవీ వ్యాధి గ్రస్తులతో తిరిగినా కలిసి భోజనం చేసినా కరచాలనం చేసినా వారి వాడిని వస్తువులు మనం తాకీనా హెచ్ఐవీ రాదని హెచ్ఐవీ పాజిటివ్ ఉన్న వ్యక్తులు ఏ ఆర్ టి సెంటర్ ద్వారా ఉచిత ముందులతో ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ జీవితాంతం జీవించే వచ్చని తెలిపారు 2030 నాటికి హెచ్ఐవీ లేని సమాజం స్థానే మన అందరి లక్ష్యమని ఈ విధంగా ప్రజలందరికీ అవగాహన కల్పించి సమాజం ఆరోగ్యానికి తోడ్పడాలని తెలిపారు హెచ్ఐవీ బాధితులను అందరితో సమానంగా చూడాలని సూచించారు ఈ నెల 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో హెచ్ఐవీ ఎయిడ్స్ నివారణ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు ఈకార్యక్రమంలో వైద్యులు ఐసిటిసి సిబ్బంది ఎస్ ఎస్ కె సిబ్బంది వైద్య సిబ్బంది ల్యాబ్ టెక్నీషియన్లు ట్రేని ల్యాబ్ టెక్నీషియన్స్ తదితరులు పాల్గొన్నారు

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



చెన్నూరు నవంబర్ 30( వుదయం ప్రతినిధి ): చెన్నూర్ పట్టణ జూనియర్ సివిల్ కోర్ట్ లో అధికారుల సమన్వయ సమావేశం.. పట్టణంలో వచ్చేనెల డిసెంబర్ 14 న నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ పట్టణ జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం ప్రాంగణంలో మెజిస్ట్రేట్ పర్వతపు రవి ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.కోర్ట్ లో పెండింగ్ లో ఉన్న కేసులలో ఇరు పక్షాల సమ్మతితో కేసులు పరిష్కారం అవుతాయని రాజీ పడటమే రాజ మార్గమని తెలిపారు. ఇందులో భూ సమస్యలు, మద్యం తాగి వాహనాలు నడిపినవారు, సివిల్ కేసులు, భార్యా భర్తల కేసులు మరియు ఇతర కేసులు ఉంటాయని తెలిపారు. కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ ఒక మంచి అవకాశం కాబట్టి సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

# సామాజిక మాధ్యమ మిత్రుల ఔదార్యం

**-బాలిక వైద్య ఖర్చులకు రూ. 1.26 లక్షల ఆర్థిక సహాయం**



ధర్మపురి నవంబర్ 30(వుదయం విలేకరి): గత కొన్ని నెలల నుండి బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఓ చిన్నారికి వైద్య ఖర్చుల కోసం ఫేస్ బుక్ మిత్రులు రూ. 1.26 లక్షలు విరాళాలు అందించి తమ ఔదార్యాన్ని చాటారు.వివరాలు ఇలా ఉన్నాయి.మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన గడేవార్ గజాన న్ ఓ ప్రైవేట్ సంస్థలో చిరు ఉద్యో గం చేస్తూ,అద్దె ఇంట్లో నివాసం ఉంటూ భార్య,కూతురుని పోషిస్తు న్నాడు.తమ 9 సంవత్సరాల ఏకైక కూతురు జాగృతి కొన్ని నెలల నుండి బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది . వైద్య ఖర్చుల కోసం గజానన్ తనకు ఉన్న చిన్న స్థలాన్ని సైతం విక్రయించాడు. అయినప్పటికీ వైద్యం కోస తీవ్ర ఇబ్బందులు పడుతుండగా విష యం తెలుసుకున్న ధర్మపురి కి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్పందించి నవంబర్ 3 న ఫేస్ బుక్ లో పోస్ట్ చేశాడు.దాతలు స్పందించి బాలిక తండ్రి గజానన్ బ్యాంకు ఖాతాకు రూ. 1.26 లక్షలు విరాళాలు అందించారు. వాటిని రమేష్ మంచిర్యాల ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ చేతుల మీదుగా బాలిక తండ్రికి పంపిణీ చేయించాడు.

# ఘనంగా మూదు బన్సీ పదవీ విరమణ మహెూత్సవ కార్యక్రమం



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో పంప్ ఆపరేటర్ గా పనిచేస్తున్న శ్రీ మూదు బన్సీ పదవీ విరమణ కార్యక్రమం రుద్రంపూర్ సివిల్ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అచ్యుతరామయ్య సివిల్ ఎస్ ఈ రాజారాండివై పదవి విరమణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ ఎండి రజాక్ ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు. శ్రీ మోదు బన్సీ గారు తన ఉద్యోగ జీవితంలో అందరితో కలిసి మెలిసి తాను సర్వీసును పూర్తి చేసుకోవడం జరిగిందని అందరితో ఎంతో వినమ్రంగా ఉండే మనిషిగా మృదుస్వభావిగా తన ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ తన యొక్క పూర్తికాల సర్వీసును కొనసాగించడం ప్రశంసనీయమని వక్తలందరూ కొనియాడడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సివిల్ ఫిట్ సెక్రటరీ శ్రీ శనిగరపు కుమార్ స్వామి , గుబ్బల భాస్కర్ మరియు పంప్ ఆపరేటర్లు శ్రీహింపాష , శ్రీ రామ్ శంకర్,శ్రీ రతన్లాల్ మరియు వాల్ ఆపరేటర్లు జగదీశ్వర్ ,అప్పారావు ,రమేష్ ,కొమురయ్య, ప్రదీప్, భాను కమల్ ,లెనిన్ బాబు ,లక్ష్మీనారాయణ , మున్ని, రాజేంద్ర, నాగేశ్వరరావు,యాకయ్య, రఫీ, ఇబ్రహీం, క్రాంతి, నాయకులుమరియు డిఎల్ఆర్ కార్మికులు పాల్గొన్నారు

# ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడిగా వేణుమాధవ్



పెద్దవంగర, నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): ఎంపీడీవోల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా పెద్దవంగర ఎంపీడీవో వేణుమాధవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నూతన కమిటీ ఎన్నికకు, ఎన్నికల అధికారిగా జెడ్పీ డిప్యూటీ సీఈవో నర్మద, ఎన్నికల పరిశీలకులుగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, ధన్ సింగ్ సమక్షంలో ఎన్నికల ప్రక్రియ చేపట్టారు. అనంతరం తీర్మానం ప్రతిని జెడ్పీ సీఈవో పురుషోత్తం కు అందజేశారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ..అభివృద్ధిలో మహబూబాబాద్ జిల్లాను అగ్రభాగాన నిలిపేందుకు తామంత కలిసి సమన్వయంతో పని చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అధికారులు వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు. జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రభుత్వ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడానికి తమ సహాయశక్తుల కృషి చేస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ...

**- కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



మెట్ పల్లి నవంబర్ 30 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ముఖ్యమంత్రి సహాయని ద్వారా మంజూరని చెక్కులను పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ 28 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహా ని ద్వారా మంజూరైన 10 లక్షల 19 వేల 500 రూపాయల ముఖ్యమంత్రి సహాయ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని పేద ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొంది వారి కొంతమేర సహాయం చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి నిద్ర ద్వారా కొంతమేర ఆర్థిక సాయం చేస్తున్నట్లు అవుతుందని ఈ ప్రజా పాలన ప్రభుత్వం అత్యధికంగా ఇస్తుందని దీనిని ప్రైవేట్ ఆస్పత్రులలో చికిత్స పొందిన వారు సద్వినియోగం చేసుకోవాలని అలాగే ప్రజాపాలన ప్రభుత్వం పేదలకు సంవత్సరంలోనే అత్యధిక అభివృద్ధి చేసిందని రైతులకు రుణమాఫీ నుండి విముక్తుల్ని కల్పించిందన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్రెడ్డి నాయకులు జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జనపతి రెడ్డి కౌన్సిలర్ యామ రాజయ్య ఎర్రోళ్ల హనుమాన్లు జట్టి లక్ష్మణ్ కో ఆప్షన్ మార్గం గంగాధర్ మాధవరెడ్డి చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ నర్సాగౌడ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో భద్రతపై జిల్లా పోలీసుల తనిఖీ

**- జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 30(వుదయం ప్రతినిధి): జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో భద్రత లో భాగంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు శనివారం పోలీసులు బ్యాంక్ లలో తనిఖీ నిర్వహించారు. బ్యాంకుల్లో దొంగతనాల నివారణకు, ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా జిల్లా పరిధిలోని ఎస్సై లు, సీఐ లు, డీఎస్పీలు ఏక కాలంలో ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో మరియు ఎటిఎం ల వద్ద భద్రతా పరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే ఘనపురం మండల కేంద్రంలోని డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ బ్యాంక్ లో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీసీ టీవీ కెమెరాలు జిల్లాలోని అన్ని బ్యాంకులు భద్రత ప్రయోజనాల కోసం కలిగి ఉండాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న జాతీయ, ప్రైవేట్ బ్యాంకు శాఖలలో పోలీసులు జరిపిన తనిఖీల్లో గుర్తించన విషయాలపై భద్రతాపరంగా తగిన చర్యలు తీసుకోవాలని బ్యాంకు అధికారులకు సూచించారు. బ్యాంకు ఆవరణ అంతా కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్, సెక్యూరిటీ గార్డ్, సీసీ కెమెరాలు, లైటింగ్, బ్యాంకుల్లో భద్రత లోపాలు ఉండకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ తనిఖీల్లో భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు రామ్మోహన్ రెడ్డి, జిల్లా పరిధిలోని సిఐలు, లు పాల్గొన్నారు.

# వీడిసి భవన నిర్మాణం కోసం స్థల పరిశీలన...

**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



మేట్ పల్లి నవంబర్ 30 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో బీడీసీ బిల్డింగ్ కోసం శనివారం స్థల పరిశీలన చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం గ్రామ బీడీసీ సభ్యులు జువ్వాడి నర్సింగరావు ను మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించారు అనంతరం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో అంగన్వాడి సెంటర్ కొరకు నిధులు మంజూరు కాగా అందుకు సంబంధించి శనివారం భూమి పూజ చేసిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు వీడిసి సభ్యులు అంగన్వాడి సెంటర్ నిర్వాహకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# గురుకుల పాఠశాలను అధికారులతో కలిసి సందర్శన...

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



మెట్ పల్లి నవంబర్ 30 (వుదయం విలేఖరి) కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని మెట్పల్లి పట్టణంలో గల గురుకుల పాఠశాలను శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ విద్యాధికారులతో కలిసి గురుకుల పాఠశాలను సందర్శించారు అనంతరం జువ్వాడి కృష్ణారావు పాఠశాల విద్యార్థులకు అందుతున్న భోజనాన్ని పరిశీలించారు అధికారులు విద్యార్థులతో కలిసి పాఠశాలలో భోజనం చేశారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన భోజనంతో పాటు అన్ని వసతులతో కూడిన విద్య నేర్పించడమే లక్ష్యమన్నారు ఈకార్యక్రమంలో మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి పెరమాండ్ల సత్యనారాయణ కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ఒక పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మాజీ సర్పంచ్ మాజీ కౌన్సిలర్లు కొమిరెడ్డి లింగారెడ్డి ఎర్రోళ్ల హనుమాన్లు జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పెద్దవంగర ఎంపీడీవో వేణుమాధవ్ కు సన్మానం



పెద్దవంగర, నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా పెద్దవంగర ఎంపీడీవో వేణుమాధవ్ ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ను ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బోనగిరి లింగమూర్తి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంకెపల్లి రవీందర్ రెడ్డి కలిసి శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెద్దవంగర మండలాన్ని అభివృద్ధిలో జిల్లాలోనే అగ్రభాగాన నిలపాలని ఎంపీడీవో ను కోరారు.

# ఇచ్చిన మాట ప్రకారం షుగర్ ఫ్యాక్టరీ బకాయిలు 170 కోట్లు చెల్లించాం...

**- త్వరలోనే కమిటీ ద్వారా షుగర్ ఫ్యాక్టరీ పున ప్రారంభానికి కృషి చేస్తాం...**
**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



మెట్ పల్లి నవంబర్ 30 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింహారావు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం కమిటీని వేయడం జరిగిందని అంతేకాకుండా షుగర్ ఫ్యాక్టరీ బకాయి 170 కోట్లు చెల్లించిందని త్వరలోనే షుగర్ ఫ్యాక్టరీని కమిటీ ద్వారా ప్రారంభించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు గత ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఎమ్మెల్సీ కవిత తామ ఎన్నికల్లో గెలిస్తే 100 రోజుల్లో ఫ్యాక్టరీని తెరిపిస్తామని లేకపోతే ఉరి వేసుకుంటామని దొంగ హామీలు ఇచ్చి గెలిచి చెరుకు రైతులను మోసం చేశారని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం షుగర్ ఫ్యాక్టరీ బకాయిలు కట్టిందని గత ప్రభుత్వం ఉద్యోగులకు 15వ తారీకు వరకు కూడా జీతాలు వచ్చేవి కావని ప్రజా పాలన ప్రభుత్వం వచ్చాక ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు వస్తున్నాయన్నారు రైతులను ఉద్యోగులను ప్రజలను నిరుద్యోగులను మోసం చేసి ఇంటింటికి ప్రభుత్వ ఉద్యోగం దళితులకు మూడెకరాల భూమి ఇల్లు లేని అందరికీ డబుల్ బెడ్ రూమ్ స్కాలర్షిప్లు విద్యార్థులకు ఇవ్వకుండా విద్యార్థులను కూడా మోసం చేసిందన్నారు మూడేళ్ల నుంచి తన ఫోన్ కూడా టాపింగ్ చేశారని ప్రస్తుత ఎమ్మెల్యే పొద్దున ఒక మాట సాయంత్రం ఒక మాట మాట్లాడుతున్నారని ఆయన మానసికంగా సైకాలజిస్ట్ కు చేయించుకొని ఆరోగ్యం సరి చేసుకోవాలని ప్రజాపాలన ప్రభుత్వం చేస్తున్న రైతులకు కొత్తగా ఉద్యోగాలు అభివృద్ధి పనులు తట్టుకోలేకనే ఆందోళన చెందుతున్నాడని కాంగ్రెస్ పార్టీ గల్ఫ్ లో మృతి చెందిన బాధితులకు ఐదు లక్షల రూపాయల అందజేస్తూ ప్రజా ప్రభుత్వం గల్ఫ్ బాధిత మృతుల కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం ఇస్తున్న చెక్కులను పొందుతున్నారని కానీ ఇది ప్రజా పాలన ప్రభుత్వంలో నడుస్తున్న అభివృద్ధి పని ప్రజలకు తెలపడం లేదని 10 సంవత్సరాలు పాలన చేసి అవినీతిని అప్పులను చేసిన ప్రభుత్వం నీతి సూక్తులు చెబుతుందన్నారు ఒక్క సంవత్సరంలోనే ఇంత అభివృద్ధి చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు ఇక్కడ ఎమ్మెల్యే తాను రాష్ట్ర నాయకుడని చెప్పుకుంటున్నారని అది ప్రజలు గమనించాలని అభివృద్ధిని చూడాలి తప్ప తప్పులుంటే తెలపాలని కానీ లేనిపోని ఆరోపణలు చేయడం తగదన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్రెడ్డి కౌన్సిలర్ రాజయ్య ఎర్రోళ్ల అనుమాన్లు జెట్టి లక్ష్మణ్ కో ఆప్షన్ మార్గం గంగాధర్ మాధవరెడ్డి నరస గౌడ్ చర్లపల్లి రాజేశ్వర్గౌడ్ పాలెపు నీలా ముఖిం సలీం తుమ్మనపల్లి రాంప్రసాద్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు రాజ్యాధికారం ఇవ్వాల్సిందే..

**- ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలి**
**- బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెరుకుల రాజేందర్ ముదిరాజ్ డిమాండ్**



హైదరాబాద్ నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): బీసీలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వాల్సిందేనని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెరుకుల రాజేందర్ ముదిరాజ్ డిమాండ్ చేసారు. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్ల సుదీర్ఘ కాలంలో రెడ్లు, కమ్మలు, వెలమలు రాజ్యమేలారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడినప్పటికీ బీసీలకు ఎలాంటి న్యాయం జరగలేదని, పట్టించుకునే వారే లేకుండా పోయారన్నారు. జాతీయ పార్టీల నుంచి ప్రాంతీయ పార్టీల అగ్రనేతల వరకూ తమ, తమ పార్టీలు ఎన్నికల్లో విజయం సాధించేందుకు.. బీసీలను వాడుకుంటున్నారని...ఎన్నికల్లో విజయం సాధించిన వెంటనే రెడ్డి, కమ్మ, వెలమలకు అధికారం కట్టబెడుతున్నారన్నారు. అగ్ర కులస్తులకు కీలక పదవులు అప్పగించి బీసీలను విస్మరిస్తున్నారని రాజేందర్ ముదిరాజ్ విమర్శించారు. ఇలాంటి రాచరికపు వ్యవస్థను రూపుమాపేందుకు జనాభాలో 60శాతంపైగా ఉన్న బీసీలకు సీఎం పదవి దక్కాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో చట్టసభలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, రాజకీయ రిజర్వేషన్లు కల్పించే వరకు దేశవ్యాప్తంగా బీసీల అందరిని ఏకతాటి మీకు తీసుకొస్తూ పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన దీక్ష



మెదక్, ( 2024 నవంబర్ 30 వుదయం ప్రతినిధి : రామాయంపేట ఎంఈఓ ఆఫీస్ నందు శనివారం సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఒక్కరోజు నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్షా ఉద్యోగుల రెగ్యులరైజేషన్, తక్షణమే పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఒక రోజు నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు.

# క్షయ నిర్మూలనకు అవగాహన సదస్సులు నిర్వహించాలి...

**- జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్**



కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) క్షయ వ్యాధి నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా ఉపా వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు కోరుట్ల పట్టణ ఏరియా ఆసుపత్రిలో క్షయ విజేతలకు టీబీ అలర్ట్ ఇండియా ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా క్షయ వ్యాధి లక్షణాలు నివారణ గ్రామాల్లో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు గతంలో క్షయ వ్యాధికి గురై సంపూర్ణంగా చికిత్స వాడి కోలుకున్న టీబీ ఛాంపియన్స్ క్షయ విజేతలు గ్రామాలు అవగాహన కల్పించాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిపి పిఎం కట్ట హరీష్ టీబీ సూపర్వైజర్ ఇమ్రాన్ ఆంజనేయులు మల్లికార్జున్ టీపీ అలర్ట్ ఇండియా జిల్లా బాధ్యులు దాసరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలి : మెదక్ ఎంపీ



మెదక్, ( 2024 నవంబర్ 30 వుదయం ప్రతినిధి): విద్యార్థులు చిన్నప్పటినుండి సైన్స్ పై దృష్టి కేంద్రీకరించి భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సూచించారు. మెదక్ పట్టణంలో రెండు రోజులపాటు నిర్వహించిన ఇన్స్పైర్, వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు సమావేశానికి శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటితరుణంలో ప్లాస్టిక్ వాడకం విపరీతంగా పెరిగిందని దాని మూలంగా రకరకాల అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని వాటిని అరికట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిందిగా ఆయన సూచించారు. అంతేకాకుండా ప్లాస్టిక్ తానే ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలని అన్నారు. ఈ మధ్యకాలంలో వాయు కాలుష్యం సైతం విపరీతంగా పెరుగుతుందని దీంతో ప్రజలు రోగాల బారిన ఆకాశం ఉంటుందని వీటిని నివారణపై సైతం దృష్టి కేంద్రకరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఏదేమైనా ఇన్స్పైర్ కార్యక్రమం వల్ల విద్యార్థులకు సైన్స్ పరంగా ఎంతో లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా విద్యాధికారి అధికారి , ప్రొఫెసర్ రాధాకిషన్ రావు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఏ ఎం ఓ సుదర్శన్ మూర్తి, పరీక్షల విభాగం ఆఫీసర్ రామేశ్వర్ ప్రసాద్, ఎంఈఓ నీలకంఠం, జిల్లాలోని మండల విద్యాధికారులు ,నోడల్ ఆఫీసర్లు, అన్ని ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, 16 కమిటీల సభ్యులు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, గైడ్ టీచర్లు సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

**- విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించడంలో ప్రభుత్వం వెంటనే తగు చర్యలు చేపట్టాలిలి**



కొత్తగూడ నవంబర్ 30(వుదయం ప్రతినిధి ):వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ శనివారం పిడిఎస్ యూ ఇతర వామపక్ష విద్యార్థి సంఘాల అధ్యర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిన ప్రభుత్వ పాఠశాల బంద్లో భాగంగా కొత్తగూడ మండల కేంద్రం మరియు పోగుళ్లపల్లి, ఓటాయి విద్యా సంస్థలను బందు నిర్వహించారు.ఈ సందర్భంగాపిడిఎస్ యూ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుంచి ఫుడ్ పాయిజన్ తో 51 మంది విద్యార్థులు చనిపోయారని, ముఖ్యంగా గురుకుల ,కేజీవిపి, ఆశ్రమ పాఠశాలు, ప్రభుత్వ స్కూల్స్ లో తరచుగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నాయని, నాణ్యమైన పోషక ఆహారం పెట్టాడటం లేదని ,సంబంధిత విద్యాశాఖ అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సరైంది కాదని, ఫుడ్ పాయిజన్ తో చనిపోయిన విద్యార్థులకు ఎక్స్రేషియా ప్రకటించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజనం బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు శ్రావణ్, వినయ్, రవి, సూర్య, రజిత, అనిత, అశ్విని, కోమల,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు కుర్చీలు అందజేత



చిట్యాల నవంబర్ 30(వుదయం ప్రతినిధి): నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వట్టిమర్తి ప్రాథమిక పాఠశాలకు 20 కుర్చీలను అందజేసిన గ్రామవాసి నర్రా జనార్ధన్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు జానకి మాట్లాడుతూ పాఠశాలకు కుర్చీలను అందజేయడం శుభ పరిణామం అని అన్నారు.కుర్చీలు అందజేసిన దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై అధ్యయన యాత్రను జయప్రదం చేయండి

**- గుండు వెంకటనర్సు**
**- చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి**




యాదాద్రి భువనగిరి /నవంబర్ 30 వుదయం పతినిధి :- మోత్కూర్ లో చేనేత పరిశ్రమ, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై జరిగే అధ్యయన యాత్రను జయప్రదం చెయ్యాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రకటన ద్వారా చేనేత కార్మికులను కోరారు. గుండు వెంకటనర్సు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో చేనేత పరిశ్రమ, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొనేందుకు, నవంబర్ 22 న మడికొండ టెక్స్ టైల్ పార్క్ హనుమకొండ నుండి ప్రారంభించిన అధ్యయన యాత్ర డిసెంబర్ 2 న మన జిల్లాలో ఉదయం భువనగిరి నుండి యాదగిరిగుట్ట, రఘునాదపూర్, ఆలేరు, గుండాల, మోత్కూర్, డిసెంబర్ 3 న, పుట్టపాక, సంస్థనారాయణపూర్, డిసెంబర్ 4 న, కొయ్యలగూడెం, చౌటుప్పల్, నేలపట్ల, యెల్లంకి, సిరిపురం, రామన్నపేట, బోగారం, వలిగొండ, డిసెంబర్ 5 న, పోచంపల్లికి చేరుకుంటుందని, ఈ ప్రాంతాలలోని చేనేత నాయకులు, చేనేత కార్మికులు వారికి స్వాగతం పలుకుతూ, తమ సమస్యలను తెలపాలని కోరారు. తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ యాత్రలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికూమార్ గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీదర్ రాష్ట్ర సీనియర్ నాయకులు బడుగు శంకరయ్య ముషం నరహరి, తదితరులు పాల్గొంటునారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహా, జిల్లా ఉపాధ్యక్షులు కూరపాటి రాములు, గంజి రామచంద్రం, బోడ ఆంజనేయులు, ఉన్నారు..

# డిప్యూటీ తాసిల్దార్ కు గొర్రెల పెంపకం దారుల వినతిపత్రం...



ఎల్కతుర్తి నవంబర్ 30(వుదయం ప్రతినిది): ఈరోజు జిఎంపిఎస్ ఎలుకతుర్తి మండల కమిటీ అధ్యక్షులు కడారి సురేందర్ ఆధ్వర్యంలో డిప్యూటీ ఎమ్మార్వో బద్రి నాయక్ గారికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షులు కడారి సురేందర్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్ లో గొల్ల,కురుమలకు గత ప్రభుత్వం రెండో విడత గొర్రెలను ఇస్తానని గొల్ల కురుమలను మోసం చేసిందని వాటికి బదులుగా రెండు లక్షల రూపాయల తో గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. గొర్రెలకు నట్టల మందులు, వెటర్నరీ హాస్పటల్లకు సరిగా మందులు సరఫరా చేయాలని దానివల్ల ప్రైవేట్ వైద్యం మీద గొల్ల కురుమల ఆధార పడాల్సిన అవసరం లేదని దానివల్ల వేలాది రూపాయలు నష్టపోతున్నారని వారు అన్నారు. 50 సంవత్సరాలు నిండిన గొల్ల కురుమలకు ఐదువేల రూపాయల పింఛన్ ఇవ్వాలని, రాష్ట్రంలో ఉన్న అన్ని గొర్రెలకు మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. గ్రామాలలో కుక్కల బెడద ఎక్కువైందని వాటిని ప్రభుత్వం నివారించాలని, కుక్కల దాడిలో చనిపోయిన గొర్రె కాపరుల కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కడారి సురేందర్ ప్రధాన కార్యదర్శి వంగ రమేష్ ఎల్కతుర్తి గుమ సంఘం అధ్యక్షులు అల్లి సమ్మయ్య గడ్డం ఇస్తారి కురుమ సంఘం యూత్ కోరే పున్నం చందర్ తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు పండ్ల పంపిణీ.



కామారెడ్డి జిల్లా జుక్కల్ ,నవంబర్ 30(వుదయం ప్రతినిధి): నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులురాలు జుక్కల్ మాజీ శాసనసభ్యురాలు అరుణాచార జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి మద్నూర్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్న రోగులకు పండ్ల పంపిణి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తెప్పవార్ తుకారాం, జిల్లా జనరల్ షెక్రెట్రి కృష్ణ పటేల్ ,దిలీప్ సుంకూరు అంజన్న, శ్రీపత్ పటేల్, సుభాష్, తదితర నాయకులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి విరాళం



వలిగొండ ,నవంబర్ 30(వుదయం ప్రతినిధి): మండలంలోని టేకుల సోమారం ప్రభుత్వ పాఠశాల నందు ఫర్నిచర్, వాటర్ ఫిల్టర్ గది మార్చుడం కొరకు పి ఎన్ ఆర్ ఫౌండేషన్ ఫౌండర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పనుమటి మమత నరేందర్ రెడ్డి సౌజన్యంతో 60 వేల రూపాయల విరాళాన్ని పాఠశాల సిబ్బందికి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేగూరిగోపాల్,జంగయ్య,రాజమల్లు,కల్యారి బాల నరసింహ,కాసుల పరమేష్, నారగోని అశోక్, మైసయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 3న అర్బన్ డే ను ఘనంగా నిర్వహించాలి

## : నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

### కమిషనర్ అశ్విని తానాజీవాకడే తో కలిసి అర్బన్ డే నిర్వహణపై దిశా నిర్దేశం చేసిన మేయర్



వరంగల్ వెస్ట్, నవంబర్ 30(వుదయం విలేఖరి): డిసెంబర్ 3వ తేదీన బల్దియా వ్యాప్తంగాబిపట్టణ దినోత్సవాన్ని (అర్బన్ డే) ను వైభవంగా నిర్వహించుటకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శనివారం మేయర్ ఛాంబర్ లో జి డబ్ల్యు ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి అర్బన్ డే నిర్వహణపైఅన్ని శాఖల వింగ్ అధికారులతో మేయర్సమావేశమై సమర్థవంతంగా నిర్వహించుటకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మేయర్రాష్ట్రంలో ప్రజా పాలనకు ఏడాది పూర్తి కావస్తున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా డిసెంబర్ 3న అర్బన్ డే ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయ భవనంతో పాటు, సర్కిల్ కార్యాలయాలను హనుమకొండ వరంగల్ జిల్లా కేంద్రాలలోని జిల్లా కలెక్టర్ల కార్యాలయాలు, కోర్టులను, మహా నగరంలోని కూడలీలను ఆ రోజున విద్యుదీకరించాలన్నారు. డిసెంబర్ 3వ తేదీన ఉదయం 2కె రన్ నిర్వహించాలని, అదే రోజు ఉదయం 10 గంటలకు బల్దియా ప్రాంగణంలోని ఇండోర్ స్టేడియంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య శిబిరం ఏర్పాటుచేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు ఆరోగ్య రక్షక పి పి ఈ కిట్లను అందజేయలన్నారు. విశిష్ట సేవలు అందించినపారిశుద్ధ్య కార్మికులను, సహాయక సంఘాల సభ్యులను సన్మానించాలన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల ప్రారంభోత్సవాల ఏర్పాట్లు చేయాలని, అదేవిధంగా బల్దియా ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. అదే రోజు సాయంత్రం కాళోజీ కళాక్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని,ఇందిరా మహిళా శక్తి స్టాల్స్ లను ఏర్పాటు చేయాలని మేయర్ తెలిపారు. ప్రజా ప్రతినిధులను, కార్పొరేటర్ లను భాగస్వాములు చేస్తూ విజయోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలన్నారు. కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ అధికారులకు కేటాయించిన బాధ్యతలను నిబద్ధతతో చేపట్టి అర్బన్ డే ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి, ఉప కమిషనర్లు రవీందర్, కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి, ఎం హెచ్ ఓ, డాక్టర్ రాజేష్, హార్టికల్చర్ అధికారి రమేష్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, టీఎంసీ రమేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు డి ఈ లు,ఏ ఈ లు సంబంధిత వింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన.!

## – ముఖ్యఅతిథిగా హాజరైన ఎం.పీ డాక్టర్ కడియం కావ్య

హనుమకొండ, నవంబర్ 30(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ ప్రశాంతనగర్ లోని తేజస్వి ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన శనివారం ఉదయం ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమానికి హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి.ఈ.ఓ శ్రీమతి డి.వాసంతి గారి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా వరంగల్ ఎం.పీ డాక్టర్ కడియం కావ్య, అతిథులుగా నేషనల్ ఇన్నో వేషన్ ఫౌండేషన్ పరిశీలకులు సుబ్రత్ కుమార్ పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వరంగల్ ఎం.పీ డాక్టర్ కడియం కావ్య విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ బాల్య దశలోనే విద్యార్థులలో ప్రతిభ దాగి ఉంటుందని, ఆ ప్రతిభను గుర్తించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. తమ ఆలోచన విధానాలకు విద్యార్థులు అడ్డుకట్ట వేయొద్దన్నారు. వాతావరణ కాలుష్యం వల్ల దేశ రాజధాని ఢిల్లీ అల్లకల్లోలం అవుతున్నదని, ఇలాంటి సమస్యలకు పరిష్కారం విద్యార్థులు తమ నూతన ఆవిష్కరణల ద్వారా చేయాలని సూచించారు. కేవలం పాఠ్య పుస్తకాలు మాత్రమే చదవకుండా, జనరల్ నాలెడ్జ్ పెంపొందించే పుస్తకాలు, వార్తాపత్రికలు చదవాలని విద్యార్థులను కోరారు. తనకు ఎనిమిదవ తరగతిలో జీవశాస్త్రం బోధించిన ఉపాధ్యాయుని ప్రేరణతో తాను వైద్యురాలిని కావాలనే బీజం పడిందన్నారు. విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా క్రీడలు, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం లాంటి అన్ని రంగాలలో నైపుణ్యం సాధించాలని కోరారు .

సభాధ్యక్షత వహించిన డి.ఈ.ఓ హనుమకొండ డి వాసంతి గారు మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు రేకెత్తించి వారిని భావిశాస్త్ర వేత్తలుగా తీర్చిదిద్దడానికి సైన్స్ ఫెయిర్లు దోహదపడతాయన్నారు. సృజనాత్మకతను జోడించి సమస్యల పరిష్కారానికి నూతన ఆవిష్కరణలు చేయాలని విద్యార్థులకు సూచించారు.

అతిథిగా పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ ( రెవెన్యూ) శ్రీ ఎ.వెంకటరెడ్డి మాట్లాడుతూ గెలుపు, ఓటములను ప్రాతిపదికగా తీసుకోకుండా విద్యార్థులు కష్టపడి చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చివరిగా విజేతలకు ప్రశంసలు, జ్ఞాపికలను ముఖ్య అతిథి డాక్టర్ కడియం కావ్య, ఎన్ .ఐ. ఎఫ్ పరిశీలకులు సుబ్రత్ కుమార్, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) ఎ.వెంకట్ రెడ్డిలు విద్యార్థినీ, విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి శ్రీ ఎస్. శ్రీనివాస్ స్వామి, క్వాలిటీ కోఆర్డినేటర్ ఏ. శ్రీనివాస్, హనుమకొండ ఎం.ఈ.ఓ విజయ్ కుమార్, తేజస్వి పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. మూడు రోజులపాటు జరిగిన ఈ సైన్స్ ఫెయిర్ లో 55 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి ఐదు వేలకు పైగా విద్యార్థినీ, విద్యార్థులు సందర్శించారు.



# కోర్టు సిబ్బంది ఈ ఫైలింగ్ పై శిక్షణ...

### కోర్టులో జరిగే కేసు విచారణ వాయిదాలు కోర్టు ప్రొసీడింగ్స్ అన్ని మనం సులభతరంగా తెలుసుకోవచ్చు న్యాయవాదులు వారి ఆఫీసు నుంచే ఈ ఫైలింగ్ చేసుకొని సదుపాయం కల్పించబడింది

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు



నాగర్ కర్నూల్ నవంబర్ 30(వుదయం ప్రతినిధి) తెలంగాణ జ్యుడీషియల్ అకాడమీ ఆదేశానుసారం శనివారం నాడు జిల్లా న్యాయస్థానం ప్రాంగణంలో కోర్టు సిబ్బందికి 57 మందికి ఈ సిటీ –11–2024 సామర్థ్య పెంపుపై ఈ ఫైలింగ్ శిక్షణ కార్యక్రమానికి నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఈ ఫైలింగ్ అవగాహన కమ్యూనికేషన్ స్కిల్స్ ఎంతో ఉపయోగపడతాయి కంప్యూటర్ స్కిల్స్ వల్ల మనం ఎక్కడ ఉన్నా మొబైల్ ఫోన్ ద్వారా కోర్టులో జరిగే కేసు విచారణ వాయిదాలు కోర్టు ప్రొసీడింగ్స్ అన్ని మనం సులభతరంగా తెలుసుకోవచ్చు న్యాయవాదులు వారి ఆఫీసు నుంచే ఈ ఫైలింగ్ చేసుకొని సదుపాయం కల్పించబడింది ఫ్యూచర్లో పేపర్ లెస్ కోర్టుగా మార్చాలి అని ఈరోజును హిస్టారిక్ డే గా ఈ ఫైలింగ్ సిస్టం ఎక్సర్ట్ గా కావాలి 3.0 నుంచి 4.0 గా అప్డేట్ చేయబడింది ఈ ట్రైనింగ్ వల్ల హిస్టారిక్ మూమెంట్ మంచి ఫౌండేషన్ నాగర్కర్నూల్ జిల్లా జ్యుడీషియల్ డిస్ట్రిక్ట్ గా రాష్ట్రంలోనే మంచి పేరు తీసుకురావాలని ఆయన తెలిపారు మన జిల్లా మన జిల్లా పరిధిలోని కల్వకుర్తి అచ్చంపేట కొల్లాపూర్ నాగర్ కర్నూల్ ప్రాంతాల్లో మీసేవ కేంద్రాలను కోర్టు ప్రాంగణంలోనే ప్రారంభించడం జరిగింది. ఎలాంటి కక్షిదారులకు కేసు విషయం గురించి తెలుసుకోవచ్చు ప్రెస్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా ప్రతినిధులు ఇలాంటి ప్రోగ్రామ్ ను కక్షిదారులకు చేరవేసే విధంగా కృషి చేయాలి అన్నారు ప్రెస్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ శ్రీమతి జి సబితా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ శ్రీమతి మౌనిక న్యాయశాఖ ఉద్యోగులు పత్రిక సోదరులు పాల్గొన్నారు

# పులి దాడిలో మరణించిన మోర్లే లక్ష్మి కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం: మంత్రి కొండ సురేఖ



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ,నవంబర్ 30,(వుదయం ప్రతినిధి) :ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్లోని ఈజ్గాంలో పులి దాడి ఘటనలో మరణించిన గన్నారం మండలం ఇన్ గ్రామానికి చెందిన మోర్లే లక్ష్మి కుటుంబానికి ప్రభుత్వం తరపున మంత్రి కొండా సురేఖ రూ.10 లక్షల పరిహారం ప్రకటించారు. పత్తి సేకరణకు వెళ్లిన లక్ష్మి పులి దాడిలో మరణించడం తనను ఎంతో వేదనకు గురి చేసిందని పేర్కొన్నారు. శాఖాపరంగా అటవీ శాఖ అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకున్నప్పటికీ ఈ దుర్ఘటన జరగడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. నష్టపరిహారంతో పాటు వారి కుటుంబ అవసరాల మేరకు తగిన విధంగా సహాయ, సహకారాలను అందిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

ఇవాళ సిర్పూర్ (టి) మండలంలోని దుబ్బ గూడెంలో సురేష్ అనే రైతుపై మరో దాడి ఘటన జరగడంతో మంత్రి సురేఖ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆసిఫాబాద్ జిల్లా డీఎఫ్ఓ నీరజ్ రైతు పరిస్థితిపై ఆరా తీశారు. ప్రాథమిక చికిత్స అనంతరం రైతు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, మెరుగైన చికిత్స కోసం మంచిర్యాల జిల్లా హాస్పిటల్‌కు సురేష్‌ను తరలిస్తున్నట్టు డీఎఫ్ఓ మంత్రికి వివరించారు. ప్రస్తుతం పులి కదలికలపై సమాచారాన్ని అడిగి తెలు సుకున్నారు. మహారాష్ట్ర వైపు పులి కదలికలను గుర్తించినట్టుగా డీఎఫ్ఓ మంత్రికి తెలిపారు. ఇప్పటికే పలుచోట్ల పశువులపై కూడా పులి దాడి ఘటన లు నమోదైన నేపథ్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి పీసీసీఎఫ్‌ను ఆదేశించారు. వ్యవసాయ పనులకు వెళ్లేవారు, పశువులను మేతకు తీసుకొని పోయేవారు జాగ్రత్తగా ఉండాలనీ, అటవీ శాఖ సూచనలను పాటించాలని మంత్రి సురేఖ ప్రజలకు పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ పాటశాలను తనిఖీ చేసిన యువకులు



బెల్లంపల్లి, నవంబరు30 (వుదయం ప్రతినిధి)తాండూర్ మండలంలోని చౌటపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాటశాలను చౌటపల్లి గ్రామ పంచాయితీ యువకులు సందర్శించి మధ్యన భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..మధ్యాహ్నం భోజనం వండటం, వంట పాత్రలలో వండే వారు తీసుకోవలసిన జాగ్రత్తలపై తగు సూచనలు ఇచ్చారు. మధ్యాహ్న భోజన నిర్వహుకులు మెనూ ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. పాఠశాలలో ఏ సమస్య ఉన్న తమకు తెలియజేస్తే ఉన్నత అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిస్కారాని మా వంతు కృషి చేస్తామని తెలిపారు. అలాగే విద్యార్థుల సంఖ్య పెంచాలని, చదువులో వెనకబడ్డ విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులను కోరారు. పాటశాలను తనిఖీ చేసిన వారిలో చీమల నవీన్ కుమార్, గంగాధరి లక్ష్మన్, ప్రకాష్, జీవన్, హరీష్, రాజశేఖర్, పవన్,సందీప్, సాయి కుమార్,రాజలింగు, ప్రవీణ్,అనిల్,ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# రైతు రుణమాఫీ వీడియో కాన్ఫరెన్లో పాల్గొన్న అధికారులు రాజకీయ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు

నిర్మల్ జిల్లా తానూర్ మండలం నవంబర్30 వుదయం విలేఖరి మండలంలోని దౌలతాబాద్ రైతు వేదికలు ఈరోజు తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి మహబూబ్ నగర్ లో జరిగినటువంటి రైతు రుణమాఫీ కార్యక్రమంలో నాలుగవ దఫా కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఏవో అధికారి మనిషా మేడం ఆధ్వర్యంలో మరియు వ్యవసాయ విస్తరణ అధికారి ఆధ్వర్యంలో సొసైటీ సింగల్ విండో చైర్మన్ నారాయణరావు పటేల్ మాజీ ఎంపీపీ చంద్రకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో నూతన మార్కెట్ డైరెక్టర్లు సొసైటీ డైరెక్టర్లు మాజీ ఎంపిటిసిలు ప్రజా ప్రతినిధులు నూతన డైరెక్టర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏవో మనిషా మేడం మార్కెట్ కమిటీ సింగల్ విండో చైర్మన్ నారాయణరావు పటేల్, సొసైటీ డైరెక్టర్ గోవిందరావు పటేల్ , మాజీ ఎంపీపీ చంద్రకాంత్ యాదవ్ బైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మౌల ఖాన్ మాజీ ఎంపీటీసీలు సొసైటీ డైరెక్టర్లు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు





# జి బి వి ని తనిఖీ చేసిన ఎం పి డి ఓ శంకర్.

బెజ్జూర్ నవంబర్ 30 (వుదయం ప్రతినిధి ) బెజ్జూరు మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాన్ని శనివారం మండల అభివృద్ధి అధికారి గౌరీ శంకర్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వసతి గృహాలను సందర్శించి వంటశాలను వంటలను పరిశీలించారు. వంట సామాగ్రి స్టాక్ రూమ్ పరిశీలించారు. మరుగుదొడ్లు వసతిగృహ పరిసర ప్రాంతాలు పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులు సిబ్బంది హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధన మేరకు విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టాలని నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి తుకారం ప్రత్యేక అధికారిని అరుణ ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.



# ప్రజపాలనపై వ్యాస రచన పోటీలు...

## మండల విద్యాధికారి భూమయ్య

కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకొని పలు ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాస రచన పోటీలను నిర్వహిస్తున్నామని జగిత్యాల అర్బన్ మండల విద్యాధికారి వి భూమయ్య పేర్కొన్నారు శనివారం విడుదల చేసిన ప్రకటన లో ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాల పురానిపేట రూరల్ మండల ఎమ్మార్సీ దరూరు క్యాంప్ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో ఈ వ్యాస రచన పోటీలు నిర్వహిస్తామన్నారు 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు రేనో వేబుల్ ఎనర్జీ సోర్సెస్ అనే అంశం పై పోటీ నిర్వహిస్తామని ప్రతి ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల నుంచి ఇద్దరికీ తక్కువగా కాకుండా పాల్గొనేలా కృషిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈవో భూమయ్య కోరారు

# ప్రజలకు అంకిత భావంతో సేవలు అందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలి.

సమాజం పట్ల విశ్వసనీయత పెంపొందించేలా ప్రజాసేవకు అంకితం కావాలి.

నీతి నిజాయితీలతో విధులను నిర్వర్తించాలి.

చట్టాన్ని ఉల్లంఘించకుండా రాజ్యాంగ ధర్మాన్ని పాటిస్తూ విధులను నిర్వర్తించాలి.

పోలీసు సేవలో ప్రతి ఒక్కరూ అంతర్భాగమే, పోలీసు వ్యవస్థలో విజయం సాధించాలంటే కుటుంబ సభ్యుల సహకారం తప్పనిసరి.

ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా జీవన ఆయువు పెంచుకోవచ్చు.

9 నెలల బేసిక్ శిక్షణను పూర్తిచేసుకుని జిల్లాకు వచ్చిన ఎస్సీటీ పిసీస్ తో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు.

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 30, (వుదయం జిల్లా ప్రతినిధి)పోలీస్ ఉద్యోగం అనేది నిత్యం ఒత్తిడి తో కూడుకున్న వృత్తి మరియు ప్రతికూల పరిస్థితులలో కూడా ఉద్యోగం చేయవలసి ఉంటుంది కావున ప్రతి ఒక్కరూ ప్రతిరోజు వ్యాయామం చేయడం ద్వారా మానసికంగా మరియు శారీరకంగా దృఢంగా ఉండడం జరుగుతుందని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలియజేశారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా నుంచి ఎంపికై శిక్షణ పూర్తి చేసుకొని జిల్లాకు వచ్చినటువంటి ఏఆర్ మరియు సివిల్ పిసీలతో జిల్లా ఎస్.పి. డివి శ్రీనివాసరావు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ జిల్లా నుండి పోలీస్ శాఖకు ఎంపికైన 151 మంది ఇందులో 83 మంది సివిల్ కానిస్టేబుళ్లు, 28 మంది సివిల్ మహిళా కానిస్టేబుళ్లు,మరియు 68 మంది సాయుధ ధళ కానిస్టేబుళ్లు లో 10 మంది సాయుధ ధళ మహిళా కానిస్టేబుళ్లు, వివిధ పోలీస్ శిక్షణ కేంద్రాలకు శిక్షణకు వెళ్ళి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని ఈ రోజు జిల్లాకు రావడం జరిగిందని అన్నారు. సమాజానికి అత్యున్నతమైన సేవలు అందించే అవకాశం ఉన్న పోలీస్ శాఖలో చేరి శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు శనివారం నుండి పోలీస్ శాఖలో పూర్తి భాధ్యతలు నిర్వహించేందుకు నియమించబడ్డారని అన్నారు. అప్పగించిన భాధ్యతలు



సక్రమంగా సద్వినియోగం చేసుకొవాలని సూచించారు. ప్రధానంగా ప్రజల రక్షణ మన భాధ్యత అని, వారి హక్కులను, ఆత్మగౌరవం భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాల ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. నిత్యం పని వత్తిడి, ప్రతికూల పరిస్థితులలో భాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది కాబట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఫిట్నెస్ చాల ముఖ్యమని అన్నారు. అదే విధంగా అవినీతి ఆరోపణలు లేకుండా, ప్రలోభాలకు గురికాకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు ఆదరిస్తారని అన్నారు. పోలీసు శాఖలో ఉద్యోగం అంటేనే ఎన్నో సవాళ్ళతో కూడుకున్న ఉద్యోగం అని, శారీకంగా, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ఎలాంటి సవాల్లనైనా ఎదుర్కొనగలం అన్నారు. ఈ ట్రైనింగ్ అనంతరం కూడా రోజు వ్యాయామం చేసి ఫిట్ గా ఉండాలన్నారు. పోలీసు శాఖ అంటేనే క్రమ శిక్షణకు మారుపేరు అని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని నూతన కానిస్టేబుల్స్ కు సూచించారు. పట్టుదలతో శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు అంకిత భావంతో సేవలు అందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ , కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ రాష్ట్ర పోలీసులకు మంచి గుర్తింపు ఉన్నదని, చట్టబద్ధమైన పౌరులుగా మీ సేవలను చూసి సమాజం గర్వించేలా ఉండాలని పోలీసింగ్ కు ముఖ్యమైనది క్రమశిక్షణ అంతే కాకుండా పోలీస్ అంటేనే త్యాగనిరతి అని మీరు సమాజంలో నేరాలు కట్టడి చేస్తూ సమాజంలో చెడును నిర్మూలిస్తూ సమాజంలో పోలీస్ విధులు నిర్వహిస్తారు కాబట్టి మీరు చేసే ప్రతీ పనిని సమాజంలో ప్రతీ ఒక్కరు గమనిస్తుంటారని అందుకే మీరు మంచి నడవడికతో పోలీసు ప్రతిష్టను పెంపోందించడానికి కృషి చేయాలని తెలియజేశారు. మీ యొక్క సత్ప్రవర్తన, వ్యవహారశైలితో ప్రజల ఆత్మగౌరవానికి ఎలాంటి భంగము కల్పించడకుండా పోలీసు శాఖ యొక్క పేరు ప్రతిష్టలను పెంచుతారని, ప్రతీ ఒక్కరు ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థకు కృషి చేయాలని మనసార భావిస్తానని అన్నారు. జిల్లాకు మరియు మన రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం సివిల్ కానిస్టేబుల్ కు వారికి కేటాయించిన పోలీస్ స్టేషన్ కు సంబంధించిన తాత్కాలిక పోస్టింగ్ ఆర్డర్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఆర్ ప్రభాకర్ రావు , డిఎస్పీలు కరుణాకర్, రామానుజం, కాజా మొహీనుద్దీన్, ఎస్ బి సిఐ రాణా ప్రతాప్, ఆర్ ఐ పెద్దయ్య, ఏ.ఓ శ్రీనివాస్ , సూపరింటెండెంట్లు , ఆర్. ఎస్.ఐలు మరియు మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు.

నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి.

నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు .



కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లా నవంబర్ 30 (వుదయం జిల్లా ప్రతినిధి) జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు జిల్లా పోలీస్ కార్యాలయంలో నందు గల కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా జిల్లాలో పెండింగ్లో ఉన్న పలు కేసుల గురించి ఉన్నతాధికారులను అడిగి తెలుసుకుని వాటి వీలైనంత తొందరగా పరిష్కరించాలని పోలీస్ అధికారులకు తెలియజేశారు అదేవిధంగా సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నిషేధిత గంజాయి,పీడీఎస్ బియ్యం అక్రమరవాణా,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు సత్వరమే స్పందించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్),వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఆర్ ప్రభాకర్ రావు, డీఎస్పీలు కరుణాకర్, రామానుజం, కాజా మహిముద్దీన్, మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ వెనుక కుట్రలు

మహబూబాబాద్ జిల్లా దోర్నకల్/( వుదయం ప్రతినిధి) బీఆర్ఎస్ హయాంలో ఏడెనిమిదేళ్ల పాటు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ (గురుకులాలు) కార్యదర్శిగా పని చేసిన ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఇప్పుడు బీఆర్ఎస్ నేతగా అవతారం ఎత్తి రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నామ్ చేసేందు కుట్రలు చేస్తున్నాడు. ప్రవీణ్ కుమార్ కార్యదర్శిగా కొనసాగిన కాలంలో ఆహార పదార్థాలు, ఇతర వస్తువుల సరఫరాను తనకు నచ్చిన వారికి కట్టబెట్టారు... నాడు బాక్సు టెండర్ల విధానాన్ని ప్రవీణ్ పాటించారు. ఆ విధానంలో తనకు అనుకూలమైన వారికి టెండర్లు దక్కేలా ప్రవీణ్ కుమార్ చేశారు. ఇందులో పెద్ద ఎత్తున సొమ్ములు చేతులుమారాయి. రొనాల్డ్ రొస్ 2021లో సెక్రటరీ అయిన తర్వాతనే జిఈఎం టెండర్ల విధానాన్ని తీసుకువచ్చారు. ఈ విధానంలో పారదర్శకత (ట్రాన్సఫరెన్సీ ఉంటుంది. ) ప్రవీణ్ కుమార్ సాంఘిక సంక్షేమ శాఖ (గురుకులాలు) కార్యదర్శిగా కార్యదర్శిగా కొనసాగిన కాలంలో కమ్యూనిటీ రిలేషన్ ఆఫీసర్ (సిఆర్ఓ) పోస్టులు సృష్టించాడు.. గురుకులాలపై ప్రజలకు అవగాహన కల్పించడం... పిల్లలను గురుకులాల వైపు ఆకర్షించడానికి వారిని నియమిస్తున్నట్లు చెప్పాడు. వాస్తవానికి తన రాజకీయ అనుచరులను ఆ పోస్టుల్లో నియమించాడు. ప్రవీణ్ కుమార్ పలు గురుకులాలు, ఇతర సంస్థల్లో అసిస్టెంట్ కేర్టెకర్ల పేరుతో తన అనుచరులను నియమించాడు. వారంతా ఇప్పటికీ ఆయన అనుచరులుగా కొనసాగుతున్నారు. సీఆర్వోలు, అసిస్టెంట్ కేర్ టెకర్ల



పోస్టులను ప్రభుత్వం మంజూరు చేయకున్నా ప్రవీణ్ కుమార్ వారిని నియమించాడు. వారికి ఖజానా నుంచి జీతాలు వెళుతున్నాయి. వంట మనుషులతో పాటు ఇతర పోస్టుల్లో తనకు నచ్చిన మనుషులను నియమించుకున్నారు. వీరంతా ఇప్పుడు ప్రభుత్వానికన్నా ముందుగానే ప్రవీణ్ కుమార్కు సమచారం ఇస్తున్నారు.. ఆయన చెప్పినట్లు పని చేస్తున్నారు. వివిధ గురుకులాల్లో పలు అవినీతి ఆరోపణలున్న వ్యక్తులను ప్రవీణ్ కుమార్ పెంచిపోషించారు. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ చేసిన తప్పిదాలను ప్రస్తుత ప్రభుత్వం సరిదిద్దాల్సి వస్తోంది. ఇటీవల ప్రభుత్వం శాశ్వత నియామకాలు చేపట్టిన సమయంలో నిబంధనలకు విరుద్ధంగా ప్రవీణ్ కుమార్ నియమించిన పలువురిని తొలగించింది. దీంతో వారు ధర్నాలకు దిగుతున్నారు. గురుకులాల్లో నియామకాలు, వస్తువుల సరఫరా విషయమై గత శాసనసభలో నాడు ఎమ్మెల్యేలుగా ఉన్న గాదరి కిశోర్, బాల్క సుమన్ సైతం ప్రశ్నించారు. గురుకులాల విషయంలో ఒకరి పెత్తనం సాగుతోందని, ఏకపక్ష వైఖరి కొనసాగుతోందని సభా వేదికగా ప్రశ్నించారు. అందుకు సంబంధించిన క్లిప్‌లు ఇప్పటికీ యూట్యూబ్‌లో ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో హాస్టళ్లు, గురుకులాల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్‌ల వెనుక గువ్వల బాలరాజు చెప్పినట్లు ప్రవీణ్ కుమార్ పెంచిపోషించిన వ్యక్తుల ప్రమేయం ఉంది. హాస్టళ్లు, గురుకులాల్లో ఏవైనా ఘటనలు జరిగిన ప్రతిసారి ప్రవీణ్ అనుచరుడు ఒకరు ముందుగానే అక్కడ ఉంటున్నారు. అందుకు సంబంధించిన ఆధారాలు సేకరిస్తున్నాం. అతను ఘటన జరగగానే ఎక్కడలేని హడావిడి సృష్టిస్తున్నాడు. ఆ ఘటనల వెనుక అతని హస్తం అతని వెనుక ఉన్న పెద్ద తలల వ్యవహారం బయటపెడతాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యార్థుల డైట్ ఛార్జీలను పెంచి వారికి పోషకాహారం అందిస్తోంది. కేసీఆర్ పదేళ్ల కాలంలో డైట్ ఛార్జీలు రూపాయి పెంచలేదు. గురుకులాలపై ప్రేమ ఉందని ప్రకటించుకునే ప్రవీణ్ కుమార్ డైట్ ఛార్జీలు పెంచినప్పుడు ఎందుకు ప్రభుత్వాన్ని ప్రశంసించలేదు. ప్రవీణ్ కుమార్ పర్యటనకు బయలుదేరే ముందు తన హయాంలో, కేసీఆర్ హయాంలో జరిగిన అరాచకాలు, అవినీతి, నిర్లక్ష్యాన్ని ఒప్పుకొని రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. వెళ్లిన ప్రతి చోట విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ శ్రేణులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వీరన్న, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్,ఎల్లావుల హరికృష్ణ, మాజీ సర్పంచ్ మాదా శ్రీనివాస్త, కాంగ్రెస్ పార్టీ యువజన దాసరి నాని, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## మూడు గ్రామాల పద్మశాలి కులస్తుల కార్తీక మాస వన భోజనాలు.

పగడాల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద. మూడు గ్రామాల పద్మశాలి కుల సంఘం అధ్యక్షుడు లింగబత్తుల యాకసాయన్న.



ఖానాపురం నవంబర్ 30 వుదయం ప్రతినిధి. కార్తీక మాసం పూర్తి కావస్తున్న సందర్భంగా మండలంలోని బుధరావుపేట మంగళవారిపేట, ధర్మరావుపేట గ్రామాలలోని పద్మశాలి కుల బాంధవుల సమక్షంలో గ్రామ శివారులోని పగడాల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వద్ద కుటుంబ సమేతంగా పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి అనంతరం కార్తీక మాస వన భోజనాలు చేసినట్లు మూడు గ్రామాల పద్మశాలి కుల సంఘం అధ్యక్షుడు లింగబత్తుల యాకసాయన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు కుడికాల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి తౌటు రమేష్, మూడు గ్రామాల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు దేవులపల్లి నరసయ్య, ప్రధాన కార్యదర్శి అడ్లగట్ల ప్రసాద్, కోశాధికారి చిట్యాల దయాకర్, గౌరవ అధ్యక్షులు కోడెం రమణ, బింగి రాజు, పరిస రవి, కందగట్ల బిక్షపతి, లింగబత్తుల హరీష్, చిట్యాల వీరన్న, కుసుమ శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబ భవాని గుడి దగ్గర మెట్లను, దారిని ఏర్పాటు చేయాలి

బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కంపాటి భగత్ రెడ్డి



అలంపూర్ నవంబర్ 30 (వుదయం ప్రతినిధి)భారతీయ జనతాపార్టీ అయిజ పట్టణ ప్రధాన కార్యదర్శి కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు శనివారం అంబ భవాని గుడి దగ్గర మెట్లను, దారిని ఏర్పాటు చేయాలని పట్టణ మునిసిపాలిటీ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్ రాజశేఖర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయిజ మున్సిపాలిటీలో పెద్దవాగు పైన ఉన్నటువంటి బ్రిడ్జి నుంచి కొత్త బస్టాండ్ పోయే మార్గంలో, బ్రిడ్జిని ఆనుకొని ఉన్న అంభ భవాని గుడి దగ్గర, దారిని బ్రిడ్జిని ఆనుకొని మెట్లును ఏర్పాటు చేయాలని మున్సిపాలిటీ ఏఈ ని అధికారులను కోరడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమానికి గోపీనాథ్, రఘున్న, లక్ష్మీనాచారి, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీ పథకాలపై ప్రభుత్వ కళాకారుల ఆట పాట



అలంపూర్ నవంబర్ 30 : తెలంగాణ ప్రభుత్వంలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ఆరు పథకాలు అమలుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజా విజయోత్సవాల గురించి ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ బి, ఎం సంతోష్ ఆదేశాలతో డిపిఆర్ఓ అరిపుద్దీన్ సారథ్యంలో అయిజ మండలం తహసీల్దార్ ఎన్. జ్యోతి, ఆర్ ఐ.లు మధుస్వామి, రజినీకాంత్ రెడ్డి అధ్యర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా సాంస్కృతిక సారథి అధ్యక్షులు రాహుల్ కళ బృందంచే అయిజ మండలం బింగుదొడ్డి ,చిన్న తాండ్ర పాడు గ్రామాల్లో శనివారం ప్రదర్శన లిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలంలో అమలు చేసిన ఆరు గ్యారంటీలు, సంక్షేమ పథకాలపై ఈనెల 19 నుండి డిసెంబర్ 7 వరకు 19 రోజులపాటు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా విజయోత్సవాలను నిర్వహిస్తున్నది. ఇందులో ప్రభుత్వం అమలు చేసిన గ్యారెంటీలలో మహిళలకు ఆర్టీసీలో ఫ్రీ బస్సు ప్రయాణం, రూ.500 లకు సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరా మహిళా శక్తి, 50,000 ఉద్యోగాలు, రుణమాఫీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర పథకాలను కళారూపాల ద్వారా ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు భూపతి, రమదేవి, హజ్రత్, కృష్ణ, స్వామి, కవిత, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సమస్యలపై పోరుకు సన్నద్ధం కావాలి

## –టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపు






హైదరాబాద్,నవంబర్ 30(వుదయం ప్రతినిధి): జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేయడమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ప్రత్యేకమని, సమస్యలపై పోరాటానికి సన్నద్ధం కావాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. జర్నలిస్టులంతా సమిష్టిగా పోరాడి హక్కులను సాధించుకోవాలని అన్నారు. శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ ఉప్పల్ నియోజకవర్గం సమావేశం నాగార్జున నగర్ కమ్యూనిటీ హాలులో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ,రాష్ట్రంలో జర్నలిస్టుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని అన్నారు. ఈ సంఘంలో సభ్యు లుగా చేరే ప్రతీ జర్నలిస్టుకు సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇక్కడ చిన్న, పెద్ద భేదం లేకుండా, ప్రతి జర్నలిస్టుకు సభ్యత్వం, సమానత్వం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా హెల్త్ కార్డులు, అర్హులైన వారికి అక్రెడిటేషన్ కార్డులు సాధించేందుకు ఫెడరేషన్ కృషి చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ పోరాటం చేస్తుందన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు యావత్ జర్నలిస్టులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందని ఆయన గుర్తుచేసారు. జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రా లలో ఇళ్ల స్థలాల సాధనకు పోరాటం చేయడానికి ఫెడరేషన్ సిద్ధమవుతుందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో జర్న లిస్టులకు తీరని అన్యాయం జరిగిందని, ఈ ప్రభుత్వంలో సైతం అలాగే జరిగితే పోరాటం చేయక తప్పదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలుత్వరలో పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున జరిపేందుకు సన్నద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలపై సమిష్టిగా పోరాడి హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఇతర జర్నలిస్టు యూనియన్లకు భిన్నంగా ఫెడరేషన్ పనిచేస్తుందని, జర్నలిస్టుల పక్షాన నిలిచిన ఏకైక సంఘం అని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని, ఈ ప్రభుత్వంలో కూడా అలాగే జరిగితే పోరాటం చేయక తప్పదని అన్నారు. జర్నలిస్టులు నిరంతరం అధ్యయనం చేయడం ద్వారా తమను తమ సంఘాన్ని బోలోపేతం చేసుకోవచ్చని వివరించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు తన్నీరు శ్రీనివాస్, ఎస్ కే సలీమా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్, పటేల్ నర్సింహులు, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు వేంపల్లి పద్మారెడ్డి, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు యావపురం రవి, కోశాధికారి బెలిదె అశోక్, కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు గడ్డమీది అశోక్, కూకట్ పల్లి నియోజకవర్గ నాయకుడు మల్లేష్, మల్కాజిగిరి అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ మేడ్చల్ నియోజకవర్గ నాయకుడు వేణు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ నియోజకవర్గం
టీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ

ఉప్పల్ టీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గంగి కృష్ణ, కార్యదర్శిగా రామచంద్ర మూర్తి, కోశాధికారిగా నరేష్ లతో పాటు 13 మంది సభ్యులతో ఉప్పల్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన సలగుపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు.

## విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్.

బెజ్జూర్ నవంబర్ 30, (వుదయం ప్రతినిధి) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 28 ,29. తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహించిన ఇన్స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లాలోని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు 5 ప్రాజెక్టులు ప్రదర్శించడం జరిగింది. అందులో నుండి అత్యధిక ప్రతిభ కనబరిచిన రెండు ప్రాజెక్టులు నాచురల్ హ్యాండ్ వాష్, కె.అభినయ్ కుమార్ 10వ తరగతి. ప్రొటెక్షన్ సిస్టం ఫర్ అగ్రికల్చర్ ఫార్మ్స్, డి.సంజీవ్, 9వ తరగతి. చదువుతున్న సలుగు పెల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపిక చేయబడ్డాయి. వీటి ప్రదర్శనను జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే , సహాయ కలెక్టర్ దీపక్ తివారి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి స్వయంగా సందర్శించి రాష్ట్రస్థాయికి ఎంపికైన సలుగు పెల్లి ఆశ్రమ గిరిజన



పాఠశాల విద్యార్థులు అభినయ్, సంజీవులను అభినందించినారు. ఇట్టి ప్రదర్శనకు విద్యార్థులను సంసిద్ధపరిచిన గైడ్ టీచర్స్ జి దామోదర్ మరియు పి రవీంద్రనాథ్ లను పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ ప్రసాద్ మరియు పాఠశాల సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం...

## ప్రజా పలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి....

శంకరపట్నం ,నవంబర్ 30(వుదయం ప్రతినిధి): . తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రైతులకు ఇచ్చిన హామీలను రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రివర్గము అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తుందని, ప్రజా పాలన అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని టిపిసిసి సభ్యులు శంకరపట్నం మండల మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం నాడు కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం రైతు వేదిక వద్ద కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో, ఏర్పాటుచేసిన ప్రజా పాలన విజయోత్సవాల సంబరాలలో భాగంగా రైతు రుణమాఫీ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ లా చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.రైతు వేదికలో విజయోత్సవ సంబరాలను టెలివిజన్ ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమానికి హాజరైన టీపిసిసి సభ్యులు, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణం, గృహజ్యోతి రైతులకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు రైతు రుణమాఫీ అందజేయడం జరిగిందని, రైతు భరోసా సంక్రాంతి నుండి రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు 500 బోనస్ ను ,రెండు రోజులకే రైతు ఖాతాల్లో నేరుగా వేయడం జరిగిందని, గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ,ఈరోజు ముఖ్యమంత్రి ఎనుముల



రేవంత్ రెడ్డి, రైతు ప్రభుత్వమని స్వయానా రైతులు, కాబట్టి రైతు బాధలు తెలిసిన వ్యక్తులుగా రైతులకు అన్ని విధాలుగా రైతులను, ప్రజలను ఆదుకుంటున్నారని, ప్రతిపక్షాలు ఇప్పటికైనా ప్రభుత్వం మీద బురద జల్లడం మానుకోవాలని, 10 సంవత్సరాలు టిఆర్ఎస్, బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఏనాడూ రైతులను పట్టించుకోలేదని, తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తానని, నాలుగు దఫాలుగా ప్రభుత్వం జమ చేయడంతో, ప్రభుత్వము జమ చేసిన డబ్బు మొత్తం రైతుల నుండి వడ్డీ కిందికే బ్యాంక్ అధికారులు జమ చేసుకోవడం జరిగిందని, నామమాత్రంగా కొంతమంది రైతులకు మాత్రమే ఇవ్వడం జరిగిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో అర్హులైన రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని, ఆయన అన్నారు. సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మహిళ జిల్లా నాయకురాలు మాజీ సర్పంచ్ కవ్వ పద్మ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, మాజీ సర్పంచ్ లు తాటికొండ సదానంద చారి, తుమ్మేటి రాజిరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి, ప్రముఖ వ్యాపారి గాజుల శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మొలంగూరి సదానందం, మెట్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టే మధు, కాంగ్రెస్ నాయకులు కల్లేపల్లి రాజయ్య ,కన్నాపూర్ మాజీ ఉప సర్పంచ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ యువజన నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి షారుక్, శంకర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహగర్జన ను విజయవంతం చేయాలి

## మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాల మల్లికార్జున



అలంపూర్ నవంబర్ 30 (వుదయం ప్రతినిధి)క్రిమిలేయర్ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు తలపెట్టిన సింహ గర్జనను డిసెంబర్ 1 న హైదరాబాదులో జరుగు మాలల మహాసంగ్రామ సభ ను విజయవంతం చేయాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాల మల్లికార్జున పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ మాల మహానాడు నాయకులుఆధ్వర్యంలో అయిజ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నందు మాలల మహాసంగ్రామ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. మాలలకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఖండిస్తూ మాలలు అందరూ ఉద్యమించక తప్పదన్నారు. క్రిమిలేయర్ ఎస్సీ వర్గీకరణకు వత్తాసు పలికిన రాజకీయ పార్టీలకు మనుగడ ఉండబోదని హెచ్చరించారు. మాలలు ఏకం కావలసిన సమయం ఆసన్నమైనదని ఆయన అన్నారు. ముందు తరం పిల్లల భవిష్యత్తు నాశనం కాకుండా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైనదని పిలుపునిచ్చారు. ఈ సింహగర్జనకు ప్రతి పల్లె నుంచి ఇంటికి ఒకరు చొప్పున పాల్గొని సింహ గర్జన సభ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా భవిష్యత్తులో రాజ్యాధికారం దిశగా దళితులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు మండల అధ్యక్షులు శివరాజ్, సప్లయర్ వీరన్న, ఆలూరు వీరేష్, ట్రాక్టర్ నాగరాజు, మేస్త్రి లక్ష్మన్న, రంగన్న, గునాల నరసింహులు, ఆర్ఎమ్ పి. నరసింహులు, పరుష, ఆటో పరమేష్, లక్ష్మణ, తెలంగాణ మాల మహానాడు యువజన విభాగం మండల అధ్యక్షుడు నెహ్రూ,ఉపాధ్యక్షులు మాల వీరేష్, ట్రెజరరీ దాసరి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి దాసరి సురేష్, మండల కార్యదర్శి ముని, మండల సలహాదారులుమెకానిక్ అశోక్, వినోద్, తిరుమల్, పత్రిక ప్రతినిధులు మహేంద్ర, మునిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు భోజన నాణ్యతలో నిర్లక్ష్యం చేయెుద్దు

- విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చారకొండ వెంకటేష్
- నల్లగొండ జిల్లాలో విద్యా కమిషన్ ఆకస్మిక తనిఖీలు
- దేవరకొండ నియోజకవర్గం కొండమల్లపల్లి కస్తుర్బాగాంధీ స్కూలు
- కొండమల్లపల్లి లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్, స్కూలు, కాలేజీ
- నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని మోడల్ స్కూలు, హాస్టల్
- మునిగోడు నియోజకవర్గంలోని నాంపల్లి లోని కేజీవీబీ






నల్లగొండ నవంబర్ 30(వుదయం ప్రతినిధి): ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రా విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చారకొండ వెంకటేష్, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర్ రావు తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. కొండమల్లపల్లి లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్, స్కూలు, కాలేజీలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసి, సాయంత్రం నాంపల్లిలోని కీజీబీవీలో విద్యార్థులతో కలిసి స్నాక్స్ తిన్నారు. పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా కొండమల్లపల్లిలోని కీజీబీవీ, గుర్రంపూడులోని మోడల్ స్కూల్, నాంపల్లిలోని కీజీబీవీలో విద్యార్థులకు రోజు వడ్డిస్తున్న భోజనం,వంట సామాగ్రి,కిచెన్ షెడ్, స్టాకు గదులు, స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన బియ్యం,గుడ్లు, కూరగాయలు, పప్పు బియ్యంలను ఇతర సరుకుల నాణ్యత పరిశీలన చేశారు. కూరగాయలు పాడై పోవడం, బియ్యం బస్తాల నిర్వహణ సరిగా లేకపోవడంతో ఎస్వో, అసిస్టెంట్ కేర్ టెకర్, మెస్ కాంట్రాక్టర్ పై ఆగ్రహం అయ్యారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందజేస్తున్నారా.....?లేదా......? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ రోజు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలన్నారు. తాజా కూరగాయలు,నాణ్యత గల సరుకులను మాత్రమే వంటకు వినియోగించాలని సూచించారు. వంటశాల ప్రదేశం,వంట పాత్రలు ఎప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. నాసిరకమైన బియ్యం, కూరగాయలు,ఇతర ఆహార పదార్థాలు సరఫరా చేసినట్లయితే తీసుకోవద్దనారు.

ప్రతిరోజూ ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించాలని టీచర్లకు, మెస్ కమిటీ సభ్యులకు సూచించారు. భోజన నాణ్యతలో నిర్లక్ష్యం చేయెుద్దని ఉపాధ్యాయులకు, వంట వారికి సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి భోజనం ఎలా ఉంటోంది, మెనూ ప్రకారం వడ్డిస్తున్నారా.....? అని అడిగి తెలుసుకున్నారు. విధులపట్ల, భోజన నిర్వాహణలో నిర్లక్ష్యమంగా వ్యవహరించిన వారిపె ప్రభుతవము చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.

# గ్రామాల్లో పెల్లుబుకుతున్న ఇథనాల్ కంపెనీ మంటలు

## ప్రాణాలైన అర్పిస్తాము కానీ ఇథనాల్ కంపెనీ రానివ్వం






అలంపూర్ నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) అయిజ మండలంలోని చిన్న తాండపాడు గ్రామంలో అమరుడు పురుషోత్తం రావు గారి 24వ వర్ధంతి సంస్మరణ దినోత్సవాన్ని స్మరించుకోవడం జరిగింది. అనంతరం రాజోలి మండలంలోని పెద్దదన్వాడ గ్రామంలో నిర్మిస్తున్న ఇతనాల కంపెనీ రద్దు చేయడం గూర్చి చుట్టూ సుమారు 14 గ్రామాల ప్రజలు దాదాపుగా రెండువేల మంది ప్రజలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొని మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా వచ్చిన రాఘవచారి (పాలమూరు ఉమ్మడి జిల్లా అధ్యయన వేదిక కన్వీనర్) మాట్లాడుతూ ఇథనాల కంపెనీ గూర్చి ధన్వాడ గ్రామమే కాదు చుట్టుపక్కల గ్రామాల ఏ గ్రామపంచాయతీలో తీర్మానం చేయలేదు. ఏ గ్రామ పంచాయితీ పర్మిషన్ ఇవ్వలేదని అటువంటి కంపెనీకి ప్రభుత్వం ఎలా అనుమతులు ఇస్తుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల అనుమతి లేనిది గ్రామ పంచాయతీల ఉత్తర్వులు లేనిది ఇత్తనాల కంపెనీలు ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు.పచ్చని పంటపొలాలు గల భూములకు విషతుల్యమయ్యే కంపెనీలకు ఎలా అనుమతిస్తారు. ఒక అధికారిని అడిగితే మా సర్వేలో వన్యప్రాణులు లేని అడవి కాబట్టే అనుమతులు ఇచ్చారని చెప్పాడట. వన్యప్రాణుల కున్న విలువ కూడా మనుషులకు లేకపోయిందని ఇటువంటి దుర్మార్గపు పాలన వ్యవస్థలో జీవిస్తున్నందుకు సిగ్గుగా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే కీలక పాత్ర అని,ప్రజలే కీలక పాత్ర పోషించే ప్రజాస్వామ్యంలో కేంద్రం ప్రజలను ఇంత హీనంగా చూస్తుందంటే చాలా బాధగా ఉందని అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వాసి సీఎం రేవంత్ రెడ్డి ఈమధ్యనే మన రాష్ట్రంలోనే ఒక ఇథనాల్ కంపెనీని రద్దు చేశాడని అలాగే మన ప్రాంతంలోని అనుమతులులేని ఈకంపెనీని కూడా రద్దు చేయాలని అన్నారు.సభకు వచ్చిన పెద్దలు మాట్లాడుతూ ఈప్రాంతంలో ఇథనాల్ కంపెనీని అడ్డుకొడానికి ఎంతటి త్యాగానికైనా సిద్ధమని కరెన్సీకి ఇచ్చిన విలువ మానవమానుగడకు ఈప్రభుత్వాలు ఇవ్వడం లేదని అటువంటి ప్రభుత్వాలతో మాకు పనిలేదని ప్రభుత్వాలను దుయ్యబట్టారు. ఈకార్యక్రమంలో జ్యోతక్క, రహమాన్ జనం సాక్షి ఎడిటర్, సుభాన్ (సభాఅధ్యక్షులు)సుధాకర్ గౌడ్ (టీడీపీ) విజయబాస్కరెడ్డి పౌరహక్కుల నాయకులు, 14 గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రోడ్డు పనులను ప్రారంభించాలి

–బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న



ముధోల్: 30నవంబర్(వుదయం ప్రతినిధి): నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని హనుమాన్ ఆల యం నుండి గాంధీ చౌక్ వరకు ప్రధాన రహదారి పనులను త క్షణమే చేపట్టాలని ముధోల్ బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న అన్నారు. శనివా రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..జాతీయ గ్రామీణ ఉ పాధి హామీ పథకం కింద సీసీ రోడ్డు పనులను ప్రారంభించి ఇప్పటి వరకు సదురు కాంట్రా క్టర్ ప్రారంభించకపోవడం విడ్డూరమన్నారు. పాత రోడ్డును తొలగించి వక్షం రోజులు గడు స్తున్న అంతర్యమేమిటని ప్ర శ్నించారు. దీంతో ప్రతిరోజు రా కపోకలు కొనసాగించే ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారినవడి గాయాలపాలవుతున్నారన్నారు. వెంటనే సీసీ రోడ్డు పనులను ప్రారంభించాల ని కోరారు.

# రైతు పండగ సదస్సుకు బయలుదేరిన రైతులు

–జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



గద్వాల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): రైతు పండగ, రైతు అవగాహన కార్యక్రమాలకు జిల్లా నుండి పెద్ద ఎత్తున రైతులు వెళ్లడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. శనివారం ఐ.డి.ఓ.సి ఆవరణలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సులను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల లో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలో శనివారం నిర్వహిస్తున్న రైతు పండుగకు జోగులాంబ గద్వాల జిల్లా నుండి 100 ప్రత్యేక బస్సుల్లో 5,000 మంది రైతులు అందరినీ మహబూబ్ నగర్ కి తీసుకవెళ్లడం జరిగిందన్నారు. ప్రయాణ సమయంలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భోజనం, త్రాగునీటి వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతీ బస్సుకు ఒక లైజన్ అధికారి, నోడల్ అధికారి, ఒక కానిస్టేబుల్‌ను నియమించడం జరిగిందని తెలిపారు. అన్ని బస్సులు కార్యక్రమానికి సకాలంలో చేరుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, మండల స్థాయి వ్యవసాయ అధికారులు, ఏపీఎం లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం చివరి రోజు ఘనంగా మహాలింగార్చన ......

–రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భక్తజనుల మధ్య కార్యక్రమం.....

–శివ నామస్మరణతో మార్మోగిన ప్రాంగణం..........



యాదాద్రి భువనగిరి/ రాజపేట నవంబర్ 30 వుదయం ప్రతినిధి: రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో కార్తీకమాసం చివరి రోజు శుక్రవారం సుమారు 6 గంటల పాటు మహాలింగార్చన ప్రత్యేక విశేష పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ ట్రస్టు శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ట్రస్ట్ సభ్యులు అభివృద్ధి సేవా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఈ కార్యక్రమాన్ని అత్యద్భుతంగా నిర్వహించారు. నంగునూరి రాజు రితిక దంపతులు, సోమయ్య, నమిల కేదారి, గౌటే లక్ష్మణ్, నాల్ల శేఖర్, బెజగం చంద్రశేఖర్, మార్త జగదీశ్వర్, బెజగం శ్రీనివాసులు, రంగ నరసింహులు, పెద్ది సంతోష్ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటగా గణపతి పూజ కార్యక్రమం తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, ఆవరణ పూజ,శ్రీ స్వామివారికి అభిషేకాలు, అలంకరణ, మంగళహారతి, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ, వేద ఆశీర్వచనం దాతల సత్కారంతో కార్యక్రమం భక్తుల మధ్య సాగింది. యాదగిరిగుట్టకు చెందిన శ్రీ వీర ప్రతాప భజన మండలి బృందం వల్లకాటి సురేష్, గంగు సత్తిరెడ్డి, లెంకలపల్లి శ్రీనివాస్, ఉప్పగల హరికృష్ణ, సామల సుధాకర్, గాయని శోభారాణి, మార్త జగదీశ్వర్ భజన కీర్తనలు ఆలపించగా భక్తులు సంకీర్తనలు చేస్తూ తన్మయం పొందారు. గతంలో ఎన్నడు లేని విధంగా విశేషంగా పూజలు జరగడం పట్ల పాల్గొన్న ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం సామూహిక అల్పాహారం కార్యక్రమాన్ని నిర్వాహకులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక కృషిచేసి విజయవంతం చేసిన నంగునూరు రాజు రితిక దంపతులకు పాల్గొన్న సభ్యులు అభినందిస్తూ కృతజ్ఞతలు చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం గ్రామాభివృద్ధి ప్రజల సంక్షేమం కోసమేనని నంగునూరు రాజు తెలిపారు. మున్ముందు జరిగే కార్యక్రమాలకు తమ వంతు బాధ్యతలు దాతృత్వాన్ని ప్రకటించనున్నట్లు పాల్గొన్న సభ్యులు చెప్పారు. స్వయంగా పూజలో పాల్గొనడం స్వామి వారికి అభిషేకం చేయడం పట్ల తమకు ఎంతో ఆనందాన్ని కలిగిందని తమ జన్మ ధన్యమైందని సాక్షాత్తు కైలాసమే ఆలయంలో కనిపించిందని పూజా కార్యక్రమాలు చూసి పాల్గొన్న భక్తులు తమ ఆనందాన్ని పంచుకున్నారు. పూజా కార్యక్రమాలు నిర్వహించిన చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పంతులకు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతూ ఆశీర్వాదం పొందారు.

# రైతులను నట్టేట ముంచి నేడు రైతు సంబరాలా..?

–బి ఆర్ ఎస్. పార్టీ రాష్ట్ర నాయకులు డా.కురువ విజయ్ కుమార్



గద్వాల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా బి ఆర్ ఎస్. పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో జరిగిన పత్రికా సమావేశంలో రాష్ట్ర నాయకులు డాక్టర్ .కురువ విజయ్ కుమార్ మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్ లో ఒకే సారి 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ తో అబద్ధం మాట్లాడించి నేడు వారి ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 9 వ తేదీన మొట్ట మొదటి సంతకం రైతు రుణమాఫీ ఫైల్ పై సంతకం పెడుతా అన్న ముఖ్యమంత్రి మొదటిసారి మాటతప్పాడని అన్నారు. మళ్ళీ ఆగస్టు 15 లోపు 2లక్షల రైతు రుణమాఫీ చేస్తా అంటూ పార్లమెంటు ఎన్నికలలో రాష్ట్రంలోని దేవుళ్లందరిపై ఒట్టు పెట్టి సంపూర్ణ రైతు రుణమాఫీ చేయకుండా కాంగ్రెస్ ఎన్నికలలో చెప్పింది. 40 వేల కోట్లు అని స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ మీటింగ్ లో చెప్పింది. 49 వేల 500 కోట్లు అని కేబినెట్లో చెప్పింది. 26 వేల కోట్లు ముందు చెప్పిన రైతుల లెక్క 47 లక్షల రైతులకు రుణమాఫీ చేయాలని తెలిపారు.కానీ 22 లక్షల మంది రైతులకు 17,934 వేల కోట్లు మాత్రమే రైతురుణమాఫీ చేశారు. అప్పుడేమో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాలోని వైరా నియోజకవర్గంలో జరిగిన మీటింగ్ లో సంపూర్ణ రైతు రుణ మాఫీ జరిగింది అని అబద్దపు ప్రకటన చేసారు. ఇప్పుడేమో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంపూర్ణ రైతు రుణమాఫీ కాలేదు అని ప్రకటిస్తాడు.ఇంకో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాత్రం మిగతా పెండింగ్ ఉన్న 18 లక్షల మంది రైతులకు 13 వేల కోట్ల రైతు రుణమాఫీ డిసెంబర్ లో చేస్తాం అని ప్రకటిస్తాడు. మరి ఈరోజు మహబూబ్ నగర్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పండగా అనే కార్యాక్రమం కు వస్తూ ఈరోజు 3 వేలకోట్ల రైతు రుణమాఫీ రిలీజ్ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. పాలమూరు నుంచి ముఖ్యమంత్రి ఐతే జిల్లాకు మేలు జరుగుతుంది అని ఇక్కడి ప్రజలు అనుకుంటే ముఖ్యమంత్రి అయి ఏడాది పూర్తి కావస్తుంది ఒక్క ప్రాజెక్టు కూడా మొదలు పెట్టలేదని విజయ్ ఆరోపించారు. ఎం ఒరగబెట్టారని సంబరాలు చేస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. 6 గ్యారెంటీలు హామీ ఇచ్చి అమలు చేయకుండా మోసం చేసినందుకు సంబరాలు చేస్తున్నారా అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీచుపల్లి, ప్రతాప్ రెడ్డి, టవర్ మఖ్బుల్, శ్రీకాంత్, రమేష్, నర్సింహా, తిమ్మప్ప, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడు శ్యామ్ దశ దిశ కర్మ లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



రాయపర్తి నవంబర్ 30( వుదయం ప్రతినిధి ):మండలం కొండూరుగ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,ఉద్యమకారుడు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు పోలినేని శ్యాం సుందర్ రావు ఇటీవలగుండెపోటుతోమరణించగా,ఈ రోజు వారి దశ దిన కర్మ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ పాల్గొని, వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, స్థానిక మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి,సొసైటీ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న, మండల నాయకులు ఎలమంచి శ్రీనివాసరెడ్డి, కుందూరు యాదగిరి రెడ్డి, చందు రాము,స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉపేందర్,మండల పార్టీ నాయకులు బికోజీ, నేరెళ్ల రాములు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# ధాన్యాన్ని పరిశీలించిన మండల అధికారులు



జన్నారం,నవంబర్ 30(వుదయం విలేకరి) మండలంలోని పలు గ్రామాల రైతులకు స్థానిక ఎంపీడీవో శశికళ, తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి సూచనలు చేశారు.శనివారం వారు జన్నారం మండలంలోని వలు గ్రామాలలో పర్యటించారు.ఈ సందర్భంగా రైతులు ఎండకు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు దాన్యంలో 17శాతం తేమ వచ్చిన తర్వాతనే కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ వితరణ...



కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన గాండ్ల గాయత్రీ కి కుట్టు మిషన్ ను వితరణ చేశారు ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు భూస మాధురి సెక్రటరీ వేలుకూరి భాగ్య ట్రెజరర్ జనగామ మధురిమ జిల్లా ఇన్చార్జి నీలి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ నిధుల నుండి ఎల్ఈడి లైట్లు పంపిణీ




యాదాద్రి భువనగిరి/ రాజాపేట నవంబర్ 30 వుదయం ప్రతినిధి : రాజాపేట మండలం నరసాపురం, పారుపల్లి, సోమవారం, పుట్టాగూడెం తండా గ్రామ పంచాయతీ కి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నిధులతో 30 విద్యుత్ లైట్ల చొప్పున మంజూరి చేసి శనివారం పంపిణీ చేశారు. సహకరించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ ఆలేరు ఎంఎల్ఏ బీర్ల ఐలయ్య కి ప్రత్యేక కృత్షతలు తెలిపారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిసిసి ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాంజీ నాయక్ చౌహాన్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ నాయక్, గ్రామ పెద్ద మనిషి లచ్చా నాయక్, ఎన్ ఎస్. యు. ఐ జిల్లా కార్యదర్శి రవీందర్ చౌహాన్. మంగ్త నాయక్ హరి నాయక్ శ్రీను నాయక్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న

–జిల్లా బిజెపి అధ్యక్షుడు రామచంద్రారెడ్డి




గద్వాల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి): తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బిజెపి ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, అలాగే ఆరు గ్యారెంటీలలో అర్హులైన అందరికి పథకాలు అందడం లేదని వాటిపై ఆందోళన కార్యక్రమాల నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్ పి. లు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన ఉపాధ్యాయురాలు రజిత



మెదక్, ( 2024 నవంబర్ 30 వుదయం ప్రతినిధి : మెదక్ జిల్లా స్థాయిలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 2024–25 వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్రస్థాయికి ప్రభుత్వ ఉపాధ్యాయులు రజిత ఎంపికయ్యారు. తూప్రాన్ మండలం రామాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు రజిత తయారుచేసిన ప్రదర్శన మెదక్ జిల్లా ఉపాధ్యాయ విభాగం నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికైన అయ్యారు.

# గోలేటి ఓపెన్ కాస్టును ప్రారంభించాలి

–ఎమ్మెల్యే కోవలక్ష్మి



బెల్లంపల్లి, నవంబరు30 (వుదయం ప్రతినిధి): బెల్లంపల్లి ఏరియాలో గోలేటి ఓపెన్ క్యాస్ట్ ను వెంటనే ప్రారంభించాలని ఆసిఫాబాద్ శాసనసభ్యులు శ్రీమతి కోవలక్ష్మి సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. శనివారం నాడు ఆమె గోలేటి లోని జనరల్ మేనేర్ కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ ను కలిసి ఓపెన్ కాస్టు పరిస్థితులపై చర్చించారు .ఫారెస్ట్ భూమి క్లియరెన్స్ కాక ఓపెన్ కాస్ట్ ఆలస్యం అవుతుందని జీఎం ఎమ్మెల్యే కు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారుల తోని నేను కూడా చర్చిస్తానని వీలైనంత తొందరగా పర్మిషన్లు రావడానికి కోసం అవసరమైతే అసెంబ్లీలో ఈ అంశాన్ని లేవనెత్తుతానని అన్నారు . బెల్లంపల్లి ప్రాంతంలో గోలేటి ఓపెన్ కాస్ట్ తో పాటు ఎం వి కె 3 ఓపెన్ కాస్ట్ ప్రారంభ మైతే ఈ ప్రాంతంలో పర్మనెంట్ కార్మికులకు ప్రజలకు ఉపాధి అవకాశాలు వస్తాయని అందుకే తొందరగా ఓపెన్ కాస్ట్ ను ప్రారంభించడానికి కృషి చేస్తున్నట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# సెట్ ఉత్తీర్ణత సాధించిన పింగిళి కళాశాల విద్యార్థినికి సన్మానం



హనుమకొండ, నవంబర్ 30(వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి) హనుమకొండ లో ఎమ్మెస్సీ జువాలజీ చదివిన విద్యార్థిని జి. మానస స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ లో ఉత్తీర్ణత సాధించిందని పింగిలి మహిళ కళాశాల యజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల జువాలజీ విభాగం ఆధ్వర్యంలో అభినందన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి అధ్యక్షత వహించి మాట్లాడుతూ కళాశాలలో డిగ్రీ, పీజీ చదివిన విద్యార్థులు పోటీ పరీక్షలలో విజయం విజయం సాధించిండం కళాశాలకు గర్వకారణమనీ,కళాశాలలో ఎమ్మెస్సీ జూవాలజీ చదివి,ఆదిలాబాద్ ఎంజెపిటిబిసి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలిగా పనిచేస్తూ, సెట్ ఉత్తీర్ణత సాధించిన జి. మానసను అభినందిస్తున్నాననీ అన్నారు. జి.మానస మాట్లాడుతూ తాను ఈ కళాశాలలో చదివి, రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో ఉపన్యాసకురాలిగా పనిచేస్తూ, సెట్ ఉత్తీర్ణత సాధించాననీ ఇది చాలా ఆనందాన్ని కలిగించిందనీ, ఈ విజయానికి తోడ్పడిన ప్రధానాచార్యులవారికి,ఉపన్యాసక బృందానికి కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాననీ అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ , జువాలజి విభాగాధిపతి డా . జి.సుహాసిని ఆధ్వర్యంలో మానస కు శాలువా,పుష్ప గుచ్ఛం అందించి ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డా .సురేష్ బాబు,అకడమిక్ కో ఆర్డినేటర్ డా. ఎం. అరుణ, అధ్యాపకులు హెప్సిబా, మధు, మమత, రాజేశ్వరి, రత్నమాల,సువర్ణ,రమేష్ కుమార్, సునీత,శ్రీలత,ఉదయశ్రీ,ప్రశాంతి, డా.రాజు,రాజిరెడ్డి,లకన్ సింగ్,జ్యోతిర్మయి, కవిత,పద్మ,జ్యోతి,సుభాషిణి, ప్రతిభ,సుమలత,యుగంధర్, మరియు భోధన బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొని జి .మానసను అభినందించారు.

# ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసాం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



నవంబర్ 30 దమ్మపేట (వుదయం న్యూస్): రైతు పండగ లో భాగంగా శనివారం రోజు మెహబూబ్ నగర్ నందు 3 వ రోజు ముగింపు సభకు హాజరై శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమం లో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ ఎక్సిబిషన్ ఏర్పాటు చేయటం జరిగింది ఈ కార్యక్రమం లో వ్యవసాయశాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ రైతులకు మాటిచ్చిన ప్రకారం 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేసాం అని, 2 లక్షల వరకు ఫ్యామిలీ గ్రూపింగ్ జరుపుకొని ఈ రోజు మాఫీ చేసుకోవటం జరిగింది అని తె లపటం జరిగింది ఈ కార్యక్రమం లో ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క పంటల బీమా, పంటల నష్ట పరిహారం, ధాన్యానికి బోనస్సు, క్రాప్ ఇన్సూరెన్స్ అనేక రకాలైన కార్యక్రమాలు రైతుల కోసం చేపడుతున్నామని తెలిపారు గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 2 లక్షల రుణమాఫీ 22,22,067 లక్షల మందికి రైతులకి 18 వేలకోట్ల రుణమాఫీ, 7625 కోట్లు రైతు పెట్టుబడి సాయం, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ 10444 కోట్లు, ధాన్యం కొనుగోలు 10547 కోట్లు ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆలపాటి రామచంద్ర ప్రసాద్, చైర్మన్ వాస%శీ% రాణి , సొసైటీ ప్రెసిడెంట్ రాఘవరావు ,తుమ్మల శేషు బాబు , ఎర్ర వసంతరావు గారు, కె.వి ,సత్యనారాయణ , కొయ్యాల అచ్యుతరావు , పగడాల రాంబాబు , వ్యవసాయ శాఖ సహాయ వ్యవసాయ సంచాలకులు రవికుమార్ , మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు, మరియు రైతులు పాల్గొన్నారు

# వైభవంగా అయ్యప్ప పడి పూజ



మెదక్, ( 2024 నవంబర్ 30 వుదయం ప్రతినిధి : స్వాముల శరణు ఘోష.... భక్తుల జయజయ ధ్వానాలు గురుస్వాముల వేద మంత్రోచ్ఛరణాల మధ్య అయ్యప్ప స్వామి పడి పూజ శనివారం చిన్నశంకరంపేటలోని అయ్యప్ప స్వామి ఆలయంలో వైభవంగా జరిగింది. మండలంలోని అంబాజిపేట గ్రామానికి చెందిన గురుస్వామి సాన వంశీ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయ క్షేత్రంలో అయ్యప్పస్వామి పడిపూజ జరిగింది. ఈ సందర్భంగా గణపతి, సుబ్రమణ్యం, అయ్యప్ప స్వామి పూజ నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వాములు పడి వెలిగించారు. ఈ సందర్భంగా భజన బృందం పాడిన పాటలు అలరించాయి. పండితులు శంకర్, గురుస్వాములు గంగా నరేందర్, రంగారావు, రమేష్ గౌడ్, గిరిగౌడ్, శివుడు, జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాన సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ అంజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీమన్ రెడ్డి, రామకిష్టయ్య, యాదవరావు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి



బెల్లంపల్లి, నవంబరు30 (వుదయం ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసి మంచిర్యాల జిల్లా ప్రథమస్థానంలో నిలపాలని, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. మనిరాం సింగ్ కార్యకర్తలకు అభిమానులకు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మనిరాం సింగ్ మాట్లాడుతూ రాబోయే టిడిపి తో సామాజిక న్యాయం లభిస్తుందని, రూపాయికి కిలో బియ్యం, సింగరేణిలో రన్నింగ్, ప్రజల వద్దకు పాలన, ప్రతి గ్రామానికి రోడ్డు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన పార్టీ టిడిపి అని తెలియజేశారు. సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని సూచించారు. పార్టీకి కార్యకర్తలు అభిమానులే పట్టుకొమ్మలన్నారు. సభ్యత్వ నమోదు ద్వారా కార్యకర్తకు, వారి కుటుంబానికి భరోసా లభిస్తుందని తెలిపారు. గతం లో ప్రమాద బీమా రూ. 2లక్షలు ఉండగా, ప్రస్తుతం రూ. 5 లక్షలకు పెంచారని, అలాగే ఎవరైనా మరణిస్తే తక్షణ సహా యం కింద రూ. 10వేలు అందిస్తారన్నారు. మన పార్టీ–మన సభ్యత్వం అనేలా అందరూ విజయవంతం చేయాలని కోరారు.

# ధర్మపురిలో వైభవంగా కార్తీక మాస గోదావరి మహా హారతి

-గోదావరి పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత అందరి పై ఉంది

-గోదావరి మహా హారతిని తిలకించిన భక్త జనం

-ప్రకృతిని దేవునిగా ఆరాధించే సంప్రదాయమే హిందూ ధర్మం









ధర్మపురి,నవంబర్ 30(వుదయం విలేకరి): ప్రకృతిని దేవునిగా ఆరాధించే సనాతన సాంప్రదాయం హిందూ ధర్మంలో ఉందని ప్రకృతిని కాపా డుకునే బాధ్యత మానవాలిపై ఉందని గోదావరి మహా హారతి వ్యవస్థాపక అధ్యక్షుడు పొలసాని. మురళీధర్ రావు అన్నారు. శనివారం ధర్మపురి గోదావరి నది తీరాన దామెర.రాంసుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా హారతి కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిధిగా శ్రీ అతితేశ్వర నంద పర్వత స్వామిజీ అద్వైత పీఠం శ్రీలంక,పొలసాని. మురళీధర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతితేశ్వర నంద స్వామిజీ మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా ధర్మపురిలో మహా హారతిలో పాల్గొనడం ఆనందాన్ని కలిగించిందని అన్నారు. ప్రపంచ దేశాలలో గోవులను పూజించే ఏకైక సంస్కృతి భారత దేశంలోనేఉ ందన్నారు.దేశంలో హిందూ దేవలయాలపై దాడులు జరుగు తున్నాయని ప్రభుత్వం వాటిని అరికట్టేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.దేశంలో ముస్లిం, క్రిస్టియన్లు హిందూ మతం నుండి మత మార్పిడి చెందిన వారే కాబట్టి రిజర్వేషన్లు తగ్గించాలని కోరారు.మురళీధర్ రావు మాట్లా డుతూ గోదావరి జీవనది అని సామాజిక సాంస్కృతిక ఆధ్యాత్మిక జీవనాన్ని పునర్ని ర్మించడమే ధ్యేయంగా హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, గోదావరి నదికి కార్తీక మాసంలో హారతి ఇవ్వడం శుభసూచకంగా అభివ ర్ణించారు. గోదావరి హారతిని రాజకీయాలకు పార్టీలకు అతీతం గా 13 సంవత్సరాలుగా నిర్వహి స్తున్నామన్నారు.గోదావరి నిర్మలం గా పవిత్రంగా ఉన్నపుడే, ఔన్నత్యం కొనసాగితే ,మానవాళి మనుగడ ఉంటుందన్నారు.కార్తీక మాసంలో దీపాలు వెలిగించి హారతి ఇవ్వడం తో సత్ఫలితాలు పొందుతారని, మానవాళి నదుల ను అపవిత్రం చేయకుండా కాపాడు కోవాలని సూచించారు.2012 నుండి ప్రారం భమైన గోదావరి హారతి ప్రతీ ఏటా నిర్వహిస్తున్నా మన్నారు. గోదావరి పవిత్రతను కాపాడు కోవాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల

పై ఉందని అన్నా రు.ప్రతీ మండలం లో గోశాలలను ఏర్పాటు చేసి వాటిని సంరక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. అనంతరం గోదావరినదికి హారతి కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ లింగంపల్లి.వీరగోపాల్, రాష్ట్ర కో కన్వీనర్ లు దామెరా. రాంసుధాకర్ రావు,బలమురి. సంతోష్ రావు, జిల్లా కన్వీనర్ పిల్లి శ్రీనివాస్, మండల పట్టణ అధ్యక్షు లు సంగెపు.గంగారాం, బెజ్జరపు. లవణ్,సంగి.నరసయ్య, కన్వీనర్ రాంబాబు, బండారు లక్ష్మణ్, గాజు భాస్కర్, దివిటీ శ్రీధర్,పలువురు బిజెపి నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోసపూరిత వాగ్దానాలకు యేడాది కాలం పూర్తి : బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్.



యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 30 వుదయం ప్రతినిధి : మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అతి విలువైన సంవత్సరకాలం వృధా చేసిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్ శనివారం అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన హామీలు అమలు చేయడంలో విఫలమైనందున రాజపేట మండలంలోని అన్ని గ్రామాలలో డిసెంబర్ 3వ, తేదీన ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అందుకోసం సన్నాహక సమావేశం రాజపేటలోని అతిధి గృహములో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూర్ అశోక్ గౌడ్ మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు ప్రధాన కార్యదర్శి గుజ్జుల రామచందర్, మాజీ ఉప సర్పంచులు బూరుగు శేఖర్ రెడ్డి, బింగి శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్, మెండు భగవాన్ రెడ్డి, మేకల రమేష్, ఎర్ర గోకుల వినోద్, శివరాములు, సాధన బోయిన శంకర్, శ్రీశైలం, రంగ నరేష్, మాయకోటి రాజు, కాకల నవీన్, వట్టెం శ్రీకాంత్, వెంకటేష్, రవి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబర్చాలి : జిల్లా ఎస్పీ



మెదక్, ( 2024 నవంబర్ 30 వుదయం ప్రతినిధి : శనివారం జిల్లా ఎస్.పి ఉదయ్ కుమార్ రెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయ మైదానంలో వాలీబాల్ కోర్ట్ ను ప్రారంబించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి డి.ఉ దయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఖాకీ బట్టలతో నిత్యం పని ఒత్తిడిలో పరుగులు తీసే పోలీసులు ఆ పనులు పక్కన పెట్టి ఆటలు ఆడేందుకు మైదానంలో క్రీడలలో పాల్గొనాలని పోలీసు సిబ్బంది శాంతిభద్రతల పరిరక్షణతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబర్చాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. నిత్యం పని ఒత్తిడితో విధులకు హాజరయ్యే పోలీసులకు మానసిక ప్రశాంతత కోసం స్పోర్ట్స్ నిర్వహిస్తున్నామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పరితపిస్తున్న పోలీసులకు ఆటల పోటీలు నూతన ఉత్సాహాన్ని ఇస్తాయన్నారు. పోలీసు సిబ్బందిలో క్రీడలు తమ శారీరక దృఢత్వాన్ని నిర్ధారిస్తాయని పోలీసు సిబ్బందిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తాయని అన్నారు. గెలుపు ఓటములు జీవితంలో భాగమేనన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకునేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. అలాగే ఆరోగ్యం, ఉల్లాసం, ఉత్సాహానికి క్రీడలు దోహదపడతాయన్నారు. సమాజంలో పోలీసు పాత్ర అనేది అత్యంత కీలకమని, పోలీసు ఉద్యోగం అనేది వత్తిడి, శ్రమతో కూడినదని, వత్తిడిని అధిగమించి ముందుకు వెళ్ళడానికి ఇలాంటి క్రీడా కార్యక్రమాలు బాగా దోహదం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ శ్రీ. శైలేందర్, ఏ. ఆర్ ఎస్ ఐ లు నరేష్, మహిపాల్ పాల్గొన్నారు.

# రైతు పండగ వీడియో కాన్ఫరెన్స్...

**విడియో కాన్ఫరెన్స్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతే రాజు....**

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు పెద్దపీట వేసిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తున్న రైతు పండగ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలోని అయిలాపూర్ రైతు వేదిక వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని దేశంలో ఎక్కడా కూడా బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒక్క రూపాయి రుణ మాఫీ చేశారా అని నిలదీశారు బిజెపి ప్రభుత్వం ఆదాని అంబానీ లాంటి పారిశ్రామిక వేత్తలకు పెద్ద మొత్తంలో వేలాది కోట్ల రుణాలు మాఫీ చేస్తుందని కానీ రైతులను పట్టించుకోదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాత్రం రైతులు పేదల పక్షపాతి అని జవ్వాడి కృష్ణారావు అన్నారు ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగమణి తో పాటు ఏఈఓలు శ్రీహరి సమీనా యాస్మిన్ నరేష్ రాఘవేంద్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్ గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు నక్క సుధీర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాపురెడ్డి అమరేందర్ పల్లపు రాజు జక్కుల రాజం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఏలేటి శశిందర్ రెడ్డి సాయి రెడ్డి కరిపెల్లి అజయ్ రెడ్డి ముక్కెర రాజేష్ గడ్డం హన్మక్క పన్నాల లింగారెడ్డి ఏలేటి జలపతి రెడ్డి సుమన్ మరుపాక కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ గౌడ్ కొత్తపల్లి రంజిత్ రెడ్డి కుర్మా తిరుపతి నేమూరి భూమయ్య కల్లూరు రసూల్ లింబాద్రి నరేష్ జనార్దన్ తెడ్డు విజయ్ పెండెం రమేష్ ముహమ్మద్ నసీర్ మ్యాదరి లక్ష్మణ్ సైదు గంగాధర్ స్థానిక రైతులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జాలలో "మేమున్నాం" ఫౌండేషన్ ఆర్థిక సాయం.



యాదాద్రి భువనగిరి/ రాజపేట, నవంబర్ 30 వుదయం ప్రతినిధి : రాజాపేట మండలం జాల గ్రామానికి చెందిన గజం పున్నెమ్మ గుండె సంబధిత వ్యాధితో భాధపడుతూ శుక్రవారం రాత్రి మరణించగా కుటుంబానికి శనివారం మేమున్నాం ఫౌండేషన్ తరుపున 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి పరామర్శించారు. ఈ కార్యక్రమం లో మేమున్నాం ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పిల్లర్లకే పరిమితమైన భవనం... పూర్తయ్యేదెన్నడో ?



మెదక్, ( 2024 నవంబర్ 30 వుదయం ప్రతినిధి : రామాయంపేట పట్టణంలోని ఎంపీడీవో కాంప్లెక్స్ నందు వెజ్ %డ% నాన్ వెజ్ భవనం పనులకు 2022 లో శంకుస్థాపన చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి హయాంలో రూ. 2 కోట్లు అంచనా విలువతో పనులు ప్రారంభించగా కేవలం పిల్లర్లకే పరిమితయింది. కూరగాయలు విక్రయించడానికి పక్కా భవనం లేకపోవడంతో కూరగాయల విక్రయదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసంపూర్తిగా వదిలేసిన పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

## క్రీడల్లో రాణిస్తే యువతకు ఉజ్వల భవిష్యత్తు...

**: అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్**



కుత్బుల్లాపూర్, నవంబర్ 30,(వుదయం ప్రతినిధి ),తెలంగాణ కబడ్డీ అసోసియేషన్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో 29.11.2024 తేదీన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాచుపల్లిలోని కాసాని కృష్ణ ముదిరాజ్, జె. యస్. గెహ్లోట్ కబడ్డీ అకాడమీలో మహిళల కబడ్డీ జట్టు ఎంపిక నిర్వహించారు. 70 మంది మహిళా క్రీడాకారుల్లో 20 మందిని ఎంపిక చేశారు. ఈ క్రీడాకారులు శిక్షణలో పాల్గొని ఫైనల్ జట్టు 07-10 డిసెంబర్ మధ్య హైదరాబాద్ ఎల్.బి. స్టేడియంలో జరిగే 71వ సీనియర్ అంతర్ జిల్లా కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలో లో పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో రానిస్తే వారికీ ఉ జ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.

## అసత్య ఆరోపణలు మానుకోవాలి కేజ్జమ్మ



కోదాడ టౌన్ నవంబర్ 30(వుదయం) కోదాడ పట్టణంలో మెప్మా కార్యాలయంలో చింత కెజ్జమ్మా అనే మహిళ అర్పిగా ఉండగా తనపైన వస్తున్న ఆరోపణలను ఖండిస్తూ, తన నివాసం వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చింత కేజ్జమ్మ మాట్లాడుతూ... తనపై కావాలని కొంతమంది తన తోటి సభ్యులే అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తనకి కోదాడలో ఉన్న బ్యాంకులలో వ్యక్తిగతంగా గానీ గ్రూపుల లో బ్యాంకులలో ఏ టువంటి లోన్ తీసుకోలేదని అన్నారు. ఈ నేపథ్యంలో మెప్మా కార్యాలయంలో కొంతమంది ఆర్పీలు కావాలనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, తనకు ఆరోగ్యం బాగాలేక ఆర్పీ గా కూడా మెప్మా కార్యాలయానికి వెళ్లడం లేదని మళ్ళీ తను విధులు స్వీకరిస్తే వారి అవినీతి బయటపడుతుందని, తను మెప్మా కార్యాలయానికి రాకుండా ఉండడంకోసం, కావాలనే కొంతమంది ఆర్పీలు బురద జల్లుతున్నారు అని అన్నారు అలాగే కొంతమంది ఆర్పీలు మండల సమైక్యలో అప్పులు తీసుకొని నేటికీ ఆ బాకీలు చెల్లించకుండా ఆర్పీలుగా కొనసాగుతున్నారని, గుడిబండ గ్రామానికి చెందిన ఓ మహిళ విజయసాయి సంఘంలో లోన్ మరియు కోదాడలో నాగ శివ సాయి సంఘం ఉండగా వీటికి రెండవ లీడర్ గా కొనసాగుతుందని చెప్పారు. గాంధీ సమ భావన సంఘంతో తనకు ఎటువంటి సంబంధం లేదని అన్నారు. గాంధీనగర్ కు చెందిన ఎస్ ఎల్ ఎఫ్ సత్యకుమారి, బాలాజీ నగర్ ఎస్ ఎల్ ఎఫ్ కు చెందిన పర్వీన్, అంబేద్కర్ కాలనీకి చెందిన ఎస్ ఎల్ ఎఫ్ సీతారాణి, మండల సమైక్యలో అప్పులు ఉన్నాయని కావాలంటే వాళ్ళపై అధికారులు విచారణ చేపట్టాలని అన్నారు. తను ఎక్కడైనా అవినీతి చేసినట్లు నిరూపిస్తే యిటువంటి చర్యలు తీసుకున్న తను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ సమావేశంలో కే విజయ, గంగ సుజాత ప్రశాంతి సుష్మ, షేక్ తజ్మత్, షేక్ అభినవి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు

## వర్షం తగ్గుముఖం పట్టింది



పెద్దపల్లి జిల్లా, నవంబర్ 30 (వుదయం): ప్రతినిధిబీ గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ఇప్పుడు తగ్గుముఖం పట్టి, వాతావరణం సాధారణ స్థితికి చేరుకుంది. ఈ పరిణామంతో పంట చేనులు నీట మునిగిన రైతులు ఉపశమనం పొందుతున్నారు. రైతులు తమ వ్యవసాయ పనులను తిరిగి ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. చెరువులు, కుంటలు, మరియు కాలువలు నీటితో నిండిపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో నీటి అవసరాలకు తగిన శ్రావ్యాన్ని అందజేస్తోంది.హవామాన శాఖ తాజా నివేదిక ప్రకారం, రాబోయే కొన్ని రోజులలో రాష్ట్రంలో పెద్దగా వర్షాలు కురిసే అవకాశాలు లేవు. అయితే, కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ వర్షాల వల్ల సాగు నీటి నిల్వలు పెరగడంతో పాటు, నీటి వనరులు కొంతమేర మెరుగుపడ్డాయి.ఇదిలా ఉండగా, గత వర్షాల వల్ల పలు ప్రాంతాల్లో పంట నష్టపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు ఈ విషయాన్ని పర్యవేక్షించి, నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. పునరుద్ధరణ చర్యలు వేగవంతం చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## 9 నుంచి బయాలజీ టాలెంట్ టెస్టులు

సంగారెడ్డి,,నవంబర్30(వుదయం ప్రతినిధి): పదవ తరగతి విద్యార్థుల కోసం డిసెంబర్ 9 నుంచి బయాలజీ టాలెంట్ టెస్టులు నిర్వహిస్తున్నారని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. సంగారెడ్డిలో బయాలజీ టాలెంట్ టెస్ట్ అనుమతి పత్రాన్ని సంఘం సభ్యులకు శనివారం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 9న మండల స్థాయి, 18న జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. 28వ తేదీన రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతాయని అన్నారు.

## 10వ తరగతి పరీక్షలో మెరుగైన ఫలితాలు సాధించాలి.....

**జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి**

**రాజేంద్ర నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించిన జిల్లా ఉపాధి అధికారిణి**

ఖమ్మం, నవంబర్ 30 (వుదయం ప్రతినిధి):10వ తరగతి విద్యార్థులు పరీక్షలపై శ్రద్ధ పెట్టి మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి సూచించారు.శనివారం జిల్లా ఉపాధి అధికారిణి స్థానిక రాజేంద్రనగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు.

## హామీ ఇచ్చి ఏడాది..! రెగ్యులర్కెజేషన్ జాడేది..?

**- సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన దీక్ష**




పాపన్నపేట, ,నవంబర్30(వుదయం ప్రతినిధి): ఎన్నికల ముందు వచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని పాపన్నపేట మండల వనరుల కేంద్రం ముందు శనివారం సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతేడాది సెప్టెంబర్ 13న హనుమకొండలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు మద్దతు తెలిపిన అప్పటి టిపిసిసి అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నెల రోజులలోనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి ఏడాది గడుస్తున్నా ఇప్పటివరకు పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సర్వ శిక్ష ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని లేనిపక్షంలో డిసెంబర్ మొదటి వారం నుంచి సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట కేజీబీవీ సిబ్బంది, పాపన్నపేట ఎంఐఎస్ కోఆర్డినేటర్, సిఆర్పీలు, ఐఈఆర్పిడబ్ల్యు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

